




Truth of News

RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్



IRS PUBLICATIONS

irspublications12@gmail.com



సంపుటి: 01 | అన్నమయ్య జిల్లా | సంచిక : 261 | మంగళవారం31 మార్చి 2026 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi


## అస్సాంలో మోడీ పర్యటన



గౌహతి – సూర్య వాస్తవం

త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అస్సాంలో సోమవారం ప్రధాని మోడీ పర్యటించారు. ఈ సందర్భంగా బూత్‌స్థాయి కార్యకర్తలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. అస్సాం చాలాకాలంపాటు అస్థిరతను చవిచూసింది. అయితే రాష్ట్రంలో శాంతిని నెలకొల్పేందుకు బిజెపి డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అన్నివిధాలా ప్రయత్నించడంతో గత దశాబ్ద కాలంలో పరిస్థితులు మారాయని మోడీ అన్నారు. శాంతిని నెల కొల్పేందుకు ఈశాన్య ప్రాంతంలోని వివిధ సంస్థలతో ప్రభుత్వం పన్నెండు శాంతి ఒప్పందాలపై సంతకం చేసిందని ఆయన అన్నారు.

## ఎఫ్‌సీఆర్ఏతో మైనారిటీల్లో
# తీవ్ర భయాందోళనలు

- తక్షణమే సవరణలు ఉపసంహరించాలి
- ప్రధాని మోడీకి కేరళ సీఎం విజయన్ లేఖ





## మోడీ నిర్ణయాలు ఇండియాకు సిగ్గుచేటు
### - రాహుల్ గాంధీ

హైదరాబాద్ – సూర్య వాస్తవం

కేరళం కొట్టాయం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో బీజేపీపై ప్రతిపక్షనేత రాహుల్

- మిగతా 2లో..



# పేదల కలల సాకారం

- రాష్ట్రవ్యాప్తంగా 2.5 లక్షల ఇళ్ల సామూహిక గృహప్రవేశాలు
- డిసెంబర్‌లోపు మరో 4.5 లక్షల ఇళ్లు నిర్మిస్తాం
- సీఎం నారా చంద్రబాబు నాయుడు
- తిరుపతి జిల్లాలో 15,659 ఇళ్ల పంపిణీ
- పార్కులు, వాకింగ్ ట్రాక్‌లు, అంగన్‌వాడీ, పాఠశాలలతో ఆధునిక టిడ్కో గృహ సముదాయాలు
- లబ్ధిదారులకు స్వయంగా తాళాలు, స్వాధీన పత్రాలు అందజేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- ప్రతి ఇంటిపై సౌర విద్యుత్ ఫలకాలు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు
- 2029 నాటికి రాష్ట్రంలో ఇళ్లు లేని పేదలు లేకుండా చేయడమే లక్ష్యం




నాయుడుపేట– సూర్య వాస్తవం:

రాష్ట్రంలో పేదల సొంతింటి కలను సాకారం చేసే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ఈ ఏడాది డిసెంబర్ నాటికి రాష్ట్రంలో మరో 4.5 లక్షల ఇళ్లను నిర్మించి లబ్ధిదారులకు అందజేస్తామని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన టిడ్కో, పీఎంఏవై గృహప్రవేశాల కార్యక్రమంలో భాగంగా నాయుడుపేట సమీపంలోని పుదూరు వద్ద ఏర్పాటు చేసిన గృహప్రవేశ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 21 నెలల్లోనే 5.5 లక్షల ఇళ్లను నిర్మించి పేదలకు అందజేశామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 30కి పైగా ప్రాంతాల్లో నిర్మించిన 2,50,983 టిడ్కో, పీఎంఏవై ఇళ్లను లబ్ధిదారులకు అప్పగించినట్లు వెల్లడించారు. తిరుపతి జిల్లాలో మాత్రమే 15,659 ఇళ్లను నిర్మించి పంపిణీ చేసినట్లు వివరించారు.నాయుడుపేట మండలం బీరదవాడలో జరిగిన ఈ కార్యక్రమం

- మిగతా 2లో..



## రేపటి నుంచి తొలి దశ జనగణన
### - రెండో దశలో కుల గణన

న్యూఢిల్లీ – సూర్య వాస్తవం

వచ్చే ఏడాది చేపట్టనున్న జన గణన కార్యకలాపాలు ముందస్తు దశలో వున్నాయని రిజిస్ట్రార్ జనరల్, భారత జన గణన కమిషనర్ మృత్యుంజయ్ కుమార్ నారాయణ్ సోమవారం తెలిపారు. మొదటి దశ జనగణనకు క్షేత్ర స్థాయిలో కార్యకలాపాలు ఏప్రిల్ 1వ తేదీ నుంచి కొన్ని రాష్ట్రాల్లో ప్రారంభం కానున్నాయని ఆయన చెప్పారు. 2027 జనగణన రెండు దశల్లో నిర్వహించనున్నామని తెలిపారు. ఈసారి గణన డిజిటల్‌గా నిర్వహించబడుతుందన్నారు. తుది గణన దశకు తొలి దశ ఒక ఫ్రేమ్‌వర్క్‌గా పనిచేస్తుంది. ఈ ప్రక్రియలో 31లక్షల ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లు పాల్గొంటారు. లక్షమందికి పైగా జనగణన సిబ్బంది వుంటారు. అదనంగా ఈసారి ప్రజలు తమకు తాము వివరాలను నమోదు చేసుకోవచ్చు. దేశంలో నివసించే వారికే ఈ స్వీయ నమోదు అందుబాటులో వుంటుంది. రెండో దశకు ప్రశ్నలు

- మిగతా 2లో..

## ఆహార కల్తీ నియంత్రణకు
# సరికొత్త వ్యవస్థ

- ఈగల్, హైడ్రా తరహాలో ఏర్పాటు
- సన్నబియ్యానికి రూ.14,560 కోట్లు ఖర్చు
- 86 శాతం మందికి పంపిణీ చేశాం
- డీలిమిటేషన్‌తో నియంత పాలన వస్తుంది
- దీనిపై హైదరాబాద్‌లో ఇండియా కూటమి భేటీ ఏర్పాటు చేస్తాం
- పాత్రికేయులతో ఇష్టాగోష్టిలో సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్– సూర్య వాస్తవం

రాష్ట్రంలో ఆహార కల్తీ నియంత్రణకు సరికొత్త వ్యవస్థను తీసుకొస్తామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈగల్, హైడ్రా తరహాలో అది పనిచేస్తుందని ఆయన వెల్లడించారు. సోమవారం హైదరాబాద్‌లోని శాసన మండలి కాన్ఫరెన్స్ హాల్‌లో సీఎం పాత్రికేయులతో

- మిగతా 2లో..

## ముఖ్యమంత్రి గారూ! అమరావతి పేరు చెప్పి రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేయడం భావ్యమా?
### - డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి

4

## స్వర్ణాంధ్ర లక్ష్య సాధనకు బడ్జెట్ 2026-27 పటిష్ఠ పునాది
### - బడ్జెట్ అవగాహన కార్యక్రమంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి స్పష్టీకరణ

9


సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

# మోడీ నిర్ణయాలు ఇండియాకు సిగ్గుచేటు

(మొదటిపేజీ తరువాయి)

గాంధీ విమర్శలు గుప్పించారు. యూఎస్-ఇండియా ట్రేడ్ డిల్‌తో భారతీయ రైతులకు ప్రయోజనం ఏమి లేదని, ఆ ఒప్పందంతో రైతుల భవిష్యత్‌తో అంధకామమేనని ఆరోపించారు. యూఎస్‌కు చెందిన వస్తువులకు మోడీ గేట్లు బారల తీశాయరని మండిపడ్డారు. "ఆధునిక భారత చరిత్రలో వ్యవసాయ రంగాన్ని అంతర్జాతీయ మార్కెట్‌కు తెరిచిన తొలి ప్రధాని ఆయనే. మన ఇంధన భద్రతను వదులుకున్న ఆధునిక భారత తొలి ప్రధాని కూడా ఆయనే. ఈ రోజు భారతదేశం తనకు కావలసిన వారి నుంచి చమురు, డీజిల్, పెట్రోల్ కొనలేకపోతోంది," అని ఆయన అన్నారు. "మధ్యప్రాచ్యంలో జరిగిన పరిణామాల వల్ల ఒక ఆర్థిక భూకంపం రాబోతోంది, కానీ 140 కోట్ల జనాభా ఉన్న భారతదేశం తనకు కావలసిన వారి నుంచి చమురు కొనలేకపోతోంది. ఒకవేళ భారతదేశం రష్యా, ఇరాన్, ఇరాక్, సౌదీ అరేబియా నుంచి చమురు కొనాలనుకుంటే, డొనాల్డ్ ట్రంప్ అనుమతి తీసుకున్న తర్వాత మాత్రమే అలా చేయగలదు. ఇంతకంటే సిగ్గుచేటైన విషయం మరొకటి ఉండదు. ఒక స్వతంత్ర దేశం చమురు కొనడానికి అమెరికా అనుమతి అడగాల్సి వస్తోంది" అని రాహుల్ గాంధీ మండిపడ్డారు

# ఎఫ్‌సీఆర్ఏతో మైనారిటీల్లో తీవ్ర భయాందోళనలు

**తిరువనంతపురం – సూర్య వాస్తవం**

విదేశీ విరాళాల (క్రమబద్ధీకరణ) చట్టానికి తీసుకువచ్చిన ప్రతిపాదిత సవరణల పట్ల కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ప్రధాని మోడీకి ఒక లేఖ రాశారు. ఈ చట్టం వల్ల మైనారిటీ కమ్యూనిటీల్లో, మత సంస్థల్లో కేంద్రం భయాందోళనలు సృష్టించిందన్నారు. తక్షణమే కేంద్రం తన వైఖరిని పున: పరిశీలించుకోవాలని, ప్రతిపాదిత సవరణను ఉప సంహరించుకోవాలని కోరారు. ప్రతిపాదిత సవరణతో కేరళలో తీవ్ర దుమారం రేగింది. కొత్త సవరణల ద్వారా ఎన్‌జీఓలపై, మత సంస్థలపై పూర్తిగా నియంత్రణ సాధించడానికి కేంద్రం ప్రయత్నిస్తోందని సీపీఐ(ఎం) తీవ్రంగా విమర్శించింది. అటు కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కూడా విమర్శలు చేసింది. కేరళలో అనేక చర్చిలు, విద్యా సంస్థలు, చారిటబుల్ ఆస్పత్రులు విదేశీ విరాళాలు అందకుంటూ వుంటాయి. ప్రతిపాదిత సవరణల వల్ల ఆసంస్థల్లో భయం నెలకొంది. చర్చిలు ద్వారా నిర్వహించే తమ ఆస్తులను ప్రభుత్వం లాక్కుంటుందనే ఆందోళన మొదలైంది. ప్రజా ప్రయోజనాలకు విరుద్ధంగా ఏదైనా జరిగితే వాటిపై చర్యలు తీసుకునేందుకు అవసరమైన నిబంధనలు ఒరిజినల్ ఎఫ్‌సీఆర్ఏలో వున్నాయని విజయన్ ఆ లేఖలో పేర్కొన్నారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా వివిధ మైనారిటీ సంస్థలపై దాడులు జరుగుతున్న నేపథ్యంలో ఈ మైనారిటీ సంస్థలు, సంఘాలు వ్యక్తం చేసే ఆందోళనలు హేతుబద్ధమైనవేనని, పైగా తీవ్రమైనవని విజయన్ ఆ లేఖలో పేర్కొన్నారు. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కె.సి.వేణుగోపాల్ కూడా కేంద్ర వైఖరిని తీవ్రంగా విమర్శించారు. కొట్టాయంలో పత్రికా సమావేశంలో మాట్లాడుతూ ఆయన, ఈ చర్య, మైనారిటీలపై కత్తి వేలాడదీసినట్లేనని వ్యాఖ్యానించారు. క్రైస్తవ కమ్యూనిటీలను తమ నియంత్రణలోకి తెచ్చుకునేందుకు ఉద్దేశించిన చర్య అని విమర్శించారు.

# రేపటి నుంచి తొలి దశ జనగణన

(మొదటిపేజీ తరువాయి)

కొద్ది మాసాల్లో నోటిఫై చేస్తామని నారాయణ్ తెలిపారు. ఈ దశలో కుల గణన కూడా వుంటుంది. క్యాబినెట్ ఇందుకు ఆమోద ముద్ర వేసింది. అయితే ఈ కులగణనకు అనుసరించే పద్ధతులేమిటనే విషయం ఇంకా ఖరారు కాలేదు. రెండో దశలో మతాన్ని కూడా లెక్కిస్తారు. డేటా సేకరించేందుకు ఎన్యూమరేటర్లు వ్యక్తిగత మొబైల్ ఫోన్లు ఉపయోగించాల్సి వుంటుందని నారాయణ్ చెప్పారు. 16 భాషల్లో స్వీయనమోదు పోర్టల్ అందుబాటులో వుంటుంది. ఇందుకు గానూ 16 సంఖ్యల ఐడిని రూపొందిస్తారు. ఎన్యూమరేటర్ మన ఇంటికి వచ్చినపుడు ఆ ఐడిని వారికి ఇస్తే, ఆ సమాచారాన్ని వారు పరిశీలిస్తారు. పైగా, జన గణన సమయంలో ఎవరూ ఎలాంటి పత్రాలు లేదా సాక్ష్యాధారాలు అందించనవసరం లేదని నారాయణ్ తెలిపారు. జనగణన డేటా చాలా గోప్యంగా వుంచబడుతుందని, ఎవరితోనూ షేర్ చేసుకునేది లేదని నారాయణ్ తెలిపారు. ప్రజలు తమ డేటాను వాస్తవికంగా, నిజాయితీగా షేర్ చేసుకోవడం తప్పనిసరని అన్నారు. జనగణన సమయంలో అందచేసిన డేటాపై దర్యాప్తుకు ఎలాంటి అవకాశం లేదన్నారు. 2011 తర్వాత జరుగుతున్న మొదటి జన గణన ఇది. 2021లో జరగాల్సి వున్నా ఈ ప్రక్రియలో జాప్యం జరిగింది. అంతకుముందు కొవిడ్ కారణంగా నిలిచింది.

# గ్యాస్ కొరత పై అసత్య ప్రచారం చేస్తే చర్యలు తప్పవు...!

## - గుత్తిలో గ్యాస్ కొరత లేదు
## - సీఐ రామారావు హెచ్చరిక జారీ

**అనంతపురం క్రైమ్ – సూర్య వాస్తవం :** గుత్తిలో గ్యాస్ కొరత ఉందంటూ అసత్య ప్రచారం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని గుత్తి సీఐ రామారావు హెచ్చరిక జారీ చేశారు.గత మూడు వారాల్లో సుమారు 19 వేల సిలిండర్లు పంపిణీ చేసిన గుత్తి గ్యాస్ ఏజెన్సీలు తెలిపాయని గుత్తి సి.ఐ తెలియజేసారు. గుత్తిలో గ్యాస్ కొరత లేకపోయినా ఉదంటూ కొందరు అసత్య ప్రచారం చేస్తున్నారు.భర్త సంసారాన్ని పట్టించుకోవడం లేదనే బాధతో ఓ వివాహిత ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నిస్తే దానిని పశ్చిమ ఆసియా యుద్ధ నేపథ్యంలో గ్యాస్ కొరతంటూ ముడిపెట్టారు.గ్యాస్ సిలిండర్ తీసుకురమ్మని నెలలుగా చెబుతున్నా భర్త పెడచెవిన పెట్టడం వల్లనే ఆ వివాహిత బాధపడి ఆత్మహత్యాయత్నానికి యత్నించింది అయితే... కొందరు అసత్య ప్రచారం చేస్తున్నారు. సమాజంలో ఆందోళనలు తలెత్తేలా ప్రచారం చేస్తే చర్యలు తప్పవని గుత్తి సి.ఐ రామారావు పేర్కొన్నారు.

# పేదల కలల సాకారం





(మొదటిపేజీ తరువాయి)

పండుగ వాతావరణాన్ని తలపించింది. పుదూరు వద్ద జీ ప్లస్ 3 నమూనాలో నిర్మించిన గృహ సముదాయాలను ముఖ్యమంత్రి పరిశీలించారు. పార్కులు, వాకింగ్ ట్రాక్‌లు, విశాలమైన రహదారులు, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు వంటి సౌకర్యాలతో నిర్మించిన ఈ భవనాలను ఆయన ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారుల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. హైందవ సంప్రదాయం ప్రకారం నిర్వహించిన సత్యనారాయణ స్వామి వ్రతంలో ముఖ్యమంత్రి పాల్గొని లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలు అందజేశారు. మరో ముస్లిం లబ్ధిదారు ఇంట్లో ప్రార్థనల్లో కూడా పాల్గొని సామరస్యానికి నిదర్శనంగా నిలిచారు. మహిళా లబ్ధిదారు పేరిట ఏర్పాటు చేసిన నేమ్ బోర్డును కూడా ముఖ్యమంత్రి స్వయంగా తగిలించారు.ప్రతి ఇంటిపై కేంద్ర ప్రభుత్వ పీఎం సూర్యఘర్ పథకం కింద సౌర విద్యుత్ ఫలకాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ పొదుపు చేసే పరికరాలను కూడా ఇళ్లలో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు.అనంతరం పలువురు లబ్ధిదారులకు ఇళ్ల స్వాధీన పత్రాలు, ఇంటి తాళాలు ముఖ్యమంత్రి అందజేశారు. పేదలు నివసించేందుకు అనుకూలమైన ప్రదేశాల్లోనే అన్ని సదుపాయాలతో ఇళ్లను నిర్మిస్తున్నామని తెలిపారు. పేదలు మురికివాడల్లో కాకుండా పరిశుభ్రమైన వాతావరణంలో జీవించేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలు వేగంగా అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పింఛన్ల కోసం ఇప్పటివరకు దాదాపు రూ.60 వేల కోట్లను ఖర్చు చేసినట్లు తెలిపారు. తల్లికి వందనం, దీపం-2, స్త్రీశక్తి వంటి పథకాల అమలు ద్వారా మహిళల సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.రైతులకు పెట్టుబడి సాయంగా అన్నదాత సుఖీభవ మూడో విడత కింద 47 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.2,676 కోట్లు జమ చేసినట్లు వివరించారు. నిరుద్యోగ యువతకు అవకాశాలు కల్పించేందుకు 10,060 ఉద్యోగాలతో జాబ్ క్యాలెండర్ విడుదల చేసినట్లు తెలిపారు.రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధిలో భాగంగా నెల్లూరు జిల్లాలో అటానమస్ మారిటైమ్ షిప్ యార్డ్‌కు శంకుస్థాపన చేసినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. అలాగే ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా ప్లాంట్ ద్వారా రూ.1.36 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి రానున్నాయని, లక్ష మందికి పైగా ఉద్యోగాలు లభించనున్నాయని వివరించారు.

రాష్ట్రంలో పేదలకు ఇళ్ల స్థలాలు ఉచితంగా అందించే కార్యక్రమం కొనసాగుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. భవిష్యత్తులో ప్రతి ఇంటికీ పైపు ద్వారా గ్యాస్ సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. 2029 నాటికి రాష్ట్రంలో ఇళ్లు లేని పేద కుటుంబాలు లేకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్, వెంకటగిరి ఎమ్మెల్యే కోరుకొండ రామకృష్ణ, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్, పనపాక లక్ష్మి పుష్పగుచ్ఛాలతో ఘన స్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు కొలుసు పార్థసారధి, పి. నారాయణ, అనగాని సత్యప్రసాద్, సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, పారిశ్రామికవేత్త కొండేపాటి గంగా ప్రసాద్, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు , భారీ సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఆహార కల్తీ నియంత్రణకు సరికొత్త వ్యవస్థ

(మొదటిపేజీ తరువాయి)

ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఆహార కల్తీ నియంత్రణకు దేశంలోని అన్ని చట్టాలను అధ్యయనం చేసి పకడ్బందీ వ్యవస్థను రూపొందిస్తామని తెలిపారు. పంటలకు ధర నిర్ణయించే అవకాశం రైతులకు లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వారి అవసరాలను ఆసరాగా చేసుకుని దళారులు దోపిడీ చేస్తున్నారని సీఎం వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో రైతుల హక్కులను కాపాడేందుకు కనీస మద్దతు ధరల చట్టాన్ని తీసుకొచ్చినట్టు గుర్తు చేశారు. నిత్యావసరాలను అక్రమంగా నిల్వ చేయటమనేది హత్యానేరం కంటే ఎక్కువని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు దొడ్డుబియ్యం ఇవ్వడం వల్ల ప్రయోజనం లేదని గ్రహించామని తెలిపారు. అందువల్లే సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నామని, ఈ ప్రక్రియకు ఏడాది పూర్తయిందని గుర్తు చేశారు. తద్వారా రాష్ట్రంలో ప్రస్తుతం 86 శాతం మంది ప్రజలు, అంటే 3.36 కోట్ల మంది లబ్ధిపొందుతున్నారని వివరించారు. భవిష్యత్‌లో ఇది 90 శాతం కూడా కావచ్చని చెప్పారు. రాష్ట్రంలో రేషన్ షాపుల ద్వారా 40 ఏండ్లుగా దొడ్డు బియ్యం ఇస్తున్నారని గుర్తు చేశారు. ఇప్పుడు వాటి స్థానంలో సన్న బియ్యం ఇస్తుండటంతో ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని వివరించారు. రాష్ట్రంలో అర్హులందరికీ రేషన్‌కార్డులు ఇచ్చామని పేర్కొన్నారు. రైతులకు లాభం చేకూర్చడంతోపాటు పేదల ఆకలిని సైతం తీరుస్తున్నామని అన్నారు. సన్నబియ్యం పంపిణీతో బ్లాక్ మార్కెట్ మాఫియా తగ్గిందని చెప్పారు. వాణిజ్య పంటలవైపు రైతులను ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు.ఇందులో భాగంగా వరికి క్వింటాల్‌కు రూ.500 బోనస్‌ను ఇస్తూ రైతులను ప్రోత్సహిస్తున్నామని వివరించారు. ఇదే తరహాలో రాష్ట్రంలో విద్యార్థులకు నాణ్యమైన విద్య, పోషకాహారం అందించటమే లక్ష్యంగా పని చేస్తున్నామని సీఎం తెలిపారు. పార్లమెంటు నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా 50 శాతం సీట్లను పెంచితే దక్షిణ భారతానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. అదే జరిగితే దక్షిణాదిపై ఉత్తరాది ఆధిపత్యం పెరుగుతుందని హెచ్చరించారు. దక్షిణాదిలో ఒక్క సీటు రాకున్నా కేంద్రంలో సర్కారు ఏర్పాటుచేసుకోవడానికి అవకాశమేర్పడు తుందని వివరించారు. సీట్ల సంఖ్యను పెంచిన తర్వాత.. వాటి మధ్య అంతరం కూడా అదే విధంగా ఉండాలని సూచించారు. నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ అనేది పార్టీల సమస్య కాదని వ్యాఖ్యానించారు. 50 శాతం సీట్ల పెంపుపై విస్తృతంగా చర్చ జరగాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. దీనిపై పార్టీలకు అతీతంగా దక్షిణాదిలో కార్యాచరణ ఉండాలని సూచించారు. దేశంలో నియంత పాలన రాకూడదన్నదే తన ఉద్దేశమని అన్నారు. దక్షిణాదికి బలం లేదని పెత్తనం చేస్తామంటే, అది ఎంతకాలమో కొనసాగదని పేర్కొన్నారు. జాతీయ పార్టీ అయినప్పటికీ దక్షిణాదికి జరుగుతున్న అన్యాయంపై మాట్లాడే స్వేచ్ఛ తమకు ఉందన్నారు. లోక్‌సభలో రాష్ట్రాల వారీగా ఇప్పుడున్న సీట్ల సంఖ్య, నిష్పత్తి తగ్గొద్దని చెప్పారు. దక్షిణాది రాష్ట్రాలకు జరిగే అన్యాయంపై గతంలో ఇండియా కూటమి తరపున చెన్నైలో మీటింగ్ పెట్టాం..త్వరలో తెలంగాణలో కూడా పెడతామని వెల్లడించారు. డీలిమిటేషన్‌పై బండి సంజయ్, లక్ష్మణ్ ఇష్టానుసారం మాట్లాడుతున్నారని విమర్శించారు. వారు ఇదే విధంగా వ్యవహరిస్తే రాబోయే రోజుల్లో ఉన్న ఎంపీ పదవులు కూడా ఊడతాయని హెచ్చరించారు.

**కేసీఆర్ లేకపోతే నేను లేను...**

కేసీఆర్ లేకపోతే తాను లేనని.. ఆయన వల్లే తనకు గుర్తింపు వచ్చిందని సీఎం రేవంత్‌రెడ్డి ఈ సందర్భంగా ఎద్దేవా చేశారు. మహాభారతంలో శకుని లేకుంటే కృష్ణుడు లేనే లేడని, రావణాసురుడు లేకుంటే రాముడు ఎవరికి తెలుసని ప్రశ్నించారు. కేసీఆర్ రెస్ట్ తీసుకుంటున్నారని అందరు అనుకుంటున్నారు.. కానీ ఆయన్ను కేటీఆర్, హరీశ్ కలిసి గృహ నిర్బంధం చేశారని సెటైర్లు వేశారు. కాలనాగుకంటే హరీశ్ ఎంతో ప్రమాదకరమని విమర్శించారు.

**ఆ క్రెడిట్ సీఎందే : ఉత్తమ్**

సన్న బియ్యం పథకం క్రెడిటంతా సీఎం రేవంత్‌రెడ్డికే దక్కుతుందని మంత్రి ఉత్తమ్‌కుమార్ అన్నారు. సన్న బియ్యం కోసం రూ.14,560 కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. దీంతో పేదలు కడుపునిండా తింటున్నారని అన్నారు. 86 శాతం మంది ప్రజలకు సన్నబియ్యం ఇస్తున్నామని గుర్తు చేశారు. ఆహార భద్రతా చట్టానికి తెలంగాణలో న్యాయం చేస్తామని పేర్కొన్నారు. ఎంత ఖర్చయినా ఫరవాలేదు.. సన్నబియ్యం పథకం కొనసాగిస్తామని తెలిపారు. రైతు భరోసా కింద రైతుల ఖాతాలో ఇప్పటివరకు రూ. 40 వేల కోట్లు వేశామన్నారు. ధాన్యం డబ్బులు 48 గంటల్లో రైతులకు వేస్తున్నామని వివరించారు.

**సన్నబియ్యంతో సీఎం భోజనం**

రాష్ట్రంలో పంపిణీ చేస్తున్న సన్నబియ్యం పథకం ప్రారంభమై ఏడాది పూర్తయిన సందర్భంగా సోమవారం పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులకు శాసనసభ సెంట్రల్ హాల్‌లో సన్నబియ్యంతో భోజనం ఏర్పాటు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డితోపాటు మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటిపారుదల, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితోపాటు ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఈ సందర్భంగా భోజనం చేశారు. మీడియాకు సైతం అదే సన్నబియ్యంతో భోజనం పెట్టారు.

# తలారి పెద్దయ్యకు ఘనసత్కారం

## - ఉన్నతాధికారులు, పదోన్నతులు పొందిన ఏఆర్ ఎస్ఐలు కలిసి సన్మానం



**అనంతపురం క్రైమ్ – సూర్య వాస్తవం :** అనంతపురం లోని జంతులూరు గ్రామం స్థానిక 14వ బెటాలియన్ లో సోమవారం నాడు ఆంధ్రప్రదేశ్ పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ సంఘం రాష్ట్ర ఈసీ మెంబర్, అనంతపురం జిల్లా 14వ బెటాలియన్ అధ్యక్షుడు తలారి పెద్దయ్యను అధికారులు ఘనంగా సత్కరించారు. రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీసులకు రాష్ట్ర ప్రభుత్వం హెడ్ కానిస్టేబుల్ నుండి ఏ ఆర్ ఎస్ ఐ ఆఫ్ గ్రేడ్ చేసి 300మంది హెడ్ కానిస్టేబుల్స్ కు ఏ ఆర్ ఎస్సైలుగా పదోన్నతులు ఇప్పించడంలో రాష్ట్ర అధ్యక్షుడు జనకుల శ్రీనివాసరావు, రాష్ట్ర పోలీసు ఆఫీసర్స్ అసోసియేషన్ ఈసీ మెంబర్ పెద్దయ్య ఎంతో కృషి చేశారని 14వ బెటాలియన్ లో పదోన్నతులు పొందిన ఏ ఆర్ ఎస్ఐ లు కలిసి కమాండెంట్ ప్రభు కుమార్ ఆదేశాల మేరకు అడిషనల్ కమాండెంట్ కేశవరెడ్డి ఆధ్వర్యంలో బెటాలియన్ ప్రెసిడెంట్ కు సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ వెంకట శివారెడ్డి, అసిస్టెంట్ కమాండెంట్ మహబూబ్ బాషా మేజర్ కిరణ్ కుమార్, మరియు కొత్తగా ప్రొమోషన్స్ పొందిన ఏ ఆర్ ఎస్ ఐ లు, ఆఫీసర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సాకారమైన సొంతింటి కల

## - మదనపల్లి మండలం కోళ్ల బైలు పంచాయతీ పరిధిలోని హౌసింగ్ లేఅవుట్‌లో

## జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ భాష చేతుల మీదుగా గృహప్రవేశం

## - అభివృద్ధి-సంక్షేమం సమన్వయంతో రాష్ట్రం ముందుకు






**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 2,50,893 లక్షల ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించగా, రాష్ట్ర స్థాయి ప్రధాన కార్యక్రమం తిరుపతి- నాయుడుపేటలో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి చేతుల మీదుగా ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా సోమవారం మదనపల్లి మండలం కోళ్ల బైలు పంచాయతీ, 1వ సచివాలయం పరిధిలోని హౌసింగ్ లేఅవుట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ భాష పాల్గొనగా, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే చేతుల మీదుగా ఘనంగా గృహప్రవేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ... పేదల సొంతింటి కల సాకారమైందన్నారు. గతంలో ఇండ్లు మంజూరు అయ్యి పూర్తి గాని ఇండ్లు, ఆర్థిక స్తోమత లేని కారణంగా అర్థాంతరంగా ఆగిపోయిన అన్నిటికీ కూడా బీసీ, ఎస్సీలకు అదనంగా 50 వేలు, ఎస్టీలకు 75 వేలు అదనపు ఆర్థిక సహాయం కింద యాక్షన్ ఫైనాన్సియల్ అసిటెన్స్ క్రింద మంజూరు చేయడం జరిగిందని, అందులో భాగంగా నవంబర్ 12 న చిన్నమండెం మండలంలో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు గృహ ప్రవేశ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, 2వ విడతగా సోమవారం రాష్ట్రవ్యాప్తంగా 2,50,893 ఇండ్లను రాష్ట్ర వ్యాప్తంగా పూర్తి చేసి లబ్దిదారులకు ఇండ్ల గృహప్రవేశాలు కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ బాషా మాట్లాడుతూ... రాష్ట్రం గతంలో తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్నప్పటికీ, ప్రస్తుతం ఆర్థిక వ్యవస్థను క్రమబద్ధీకరించి స్థిరత్వాన్ని సాధించినట్లు తెలిపారు. ఒకప్పుడు ఉద్యోగులకు జీతాలు చెల్లించడంలో ఇబ్బందులు ఎదురైన పరిస్థితి నుండి, ఇప్పుడు సమయానికి జీతాలు అందించడంతో పాటు సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సామాజిక బాధ్యతలో భాగంగా ఈరోజు గృహప్రవేశం చేస్తున్న పఠాన్ రిహాన్ అనే మహిళకు రెండు సెంట్ల స్థలం కేటాయించి, గృహాన్ని నిర్మించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున బీసీ, ఎస్సీలకు అదనంగా 50 వేలు మరియు ఎస్టీలకు 75 వేలు అందించే పథకంలో భాగంగా అదనంగా 50,000 అందజేసి ఇంటిని పూర్తి చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేయూతని చ్చిందని అన్నారు. అంతేకాకుండా ఆమెకు మదనపల్లి శాసనసభ్యులు ఇంటికి విద్యుత్ సౌకర్యం కల్పించడంతో పాటు వ్యక్తిగత అవసరాల కోసం రూ. 25,000 ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు స్వ యంగా ప్రకటించారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమన్వయంతో అమలు చేయడం ప్రభుత్వం ముఖ్య లక్ష్యమని తెలిపారు. ప్రతి గ్రామం, ప్రతి కాలనీ అభివృద్ధి చెందేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసు కుంటున్నామని, ప్రజలకు మౌలిక వసతులు అందు బాటులోకి తీసుకురావడం కోసం నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. పేదల సంక్షేమం ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, అర్హులందరికీ ప్రభుత్వ పథ కాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏడి రమేష్ రెడ్డి, ఎంపీడీవో, హౌసింగ్ ఏఈ రాజు, సెక్రటరీ, ప్రజా ప్రతినిధులు, తదితర హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామిని దర్శించుకున్న
## కుంకుమపువ్వు సీరియల్ హీరోయిన్



**బ్రహ్మంగారిమఠం - సూర్య వాస్తవం**

జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి సజీవ సమాధి దర్శించుకున్న కుంకుమ పువ్వు సీరియల్ హీరోయిన్ ప్రిన్సీ కృష్ణన్ మరియు కార్తీక దీపం సీరియల్ కో డైరెక్టర్ నాగేశ్వరరెడ్డి, వినోద్ కుమార్ రెడ్డి అనంతరం మఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ వీరధర్మజ వెంకటాద్రి స్వాముల వారిని దర్శించి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మఠాధిపతి తమ్ముడు శ్రీ దత్తాత్రేయ స్వామి వారి పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



**పులివెందుల - సూర్య వాస్తవం**

పులివెందుల మండల పరిధిలోని ఎర్రిపల్లి గ్రామ సమీపాన సోమవారం ఉదయం గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకోవడం జరిగింది. పులివెందుల పట్టణం అహోబిలాపురం కు చెందినటువంటి హరిచంద్ర అనే వ్యక్తి తన వ్యక్తిగత పనుల నిమిత్తం ముత్తుకూరుకు వెళుతుండగా ఎర్రిపల్లి గ్రామ సమీపాన గుర్తు తెలియని వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టగా సంఘటనా స్థలంలోనే హరిచంద్ర మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతి చెందిన హరిచంద్ర కు భార్యతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నట్లు సమాచారం కాగా విషయం తెలుసుకున్న టువంటి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు.

## బీటెక్ రవి విమర్శలు మానుకొని
# అభివృద్ధిపై దృష్టి పెట్టండి

### - వైసీపీ నేతల ధ్వజం



**పులివెందుల - సూర్య వాస్తవం :**

టీడీపీ నేత బీటెక్ రవి తన రాజకీయ లబ్ధి కోసం లేనిపోని విమర్శలు చేయడం మానుకోవాలని, నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించాలని వైసీపీ పట్టణ నేతలు హితవు పలికారు. పులివెందులలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై, బీటెక్ రవి వైఖరిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డిని విమర్శించే అర్హత బీటెక్ రవికి లేదని నేతలు పేర్కొన్నారు. రాచమల్లు కి బీసీలపై ఉన్న ప్రేమ మాటల్లో కాదు చేతల్లో చూపారని బీసీ అని తెలిసినా తన కూతురిని ఇచ్చి వివాహం చేసి ఎంతో హుందాగా వ్యవహరించారు అని వారు గుర్తు చేశారు.జగన్ మోహన్ రెడ్డి కోసం ప్రాణాలర్పించడానికి కోట్ల మంది అభిమానులు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. రాష్ట్రంలో కూటమి నేతలు దళితులు, బీసీలపై దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని నేతలు ఆరోపించారు.స్వార్థ రాజకీయాల కోసం సామాజిక వర్గాలను చులకన చేసి మాట్లాడటం సిగ్గుచేటన్నారు. ఒకప్పుడు అభివృద్ధికి చిహ్నంగా ఉన్న పులివెందుల, ఇప్పుడు టీడీపీ నేతల ఆధ్వర్యంలో రాయలసీమ స్థాయిలోనే జూదాలకు నిలయంగా మారిందని విమర్శించారు.ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు కావస్తున్నా అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉందని, ప్రజలను మోసం చేసే విమర్శలు మానుకోవాలని డిమాండ్ చేశారు.వైఎస్ కుటుంబ విషయాల్లో అనవసర జోక్యం చేసుకోవడం బీటెక్ రవికి పరిపాటిగా మారిందని నేతలు మండిపడ్డారు.ఇప్పటికైనా ఆగిపోయిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజల పట్ల తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ చిన్నప్ప, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్,మాజీ కో-ఆప్షన్ సభ్యులు చంద్రమౌళి, బీసీ కన్వీనర్ చెన్నూర్ కార్తీక్, వైసీపీ పట్టణ కార్యదర్శి భాస్కర్ రెడ్డి,రాష్ట్ర యువజన నాయకులు సుంకర రవి, సోషల్ మీడియా కన్వీనర్ ఖలందర్ తదితరులు పాల్గొన్నారు.

## రాయదుర్గం బార్ అసోసియేషన్ ఎన్నికల్లో
# కనేకల్ ఎం. హనుమంత్ రెడ్డి విజయం



**కనేకల్ - సూర్య వాస్తవం:**

రాయదుర్గం బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికల్లో కనేకల్ ఎం. హను మంత్ రెడ్డి ఘన విజయం సాధించారు. సమీప ప్రత్యర్థిపై 17 ఓట్ల ఆధిక్యంతో ఆయన గెలుపొందారు. ఈ ఎన్నికల్లో న్యాయవాదులు భారీ సంఖ్యలో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో కొనసాగింది. ప్రారంభం నుంచే కనేకల్ ఎం. హనుమంత్ రెడ్డి ఆధిక్యంలో కొనసాగుతూ చివరకు స్పష్టమైన మెజారిటీతో విజయం సాధించారు.

విజయం అనంతరం మాట్లాడిన హనుమంత్ రెడ్డి, తనపై విశ్వాసం ఉంచిన బార్ అసోసి యేషన్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. న్యాయ వాదుల సంక్షేమం, వృత్తి అభివృద్ధి, మరియు బార్ అసోసి యేషన్ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన అనుచరులు, మద్దతుదారులు ఆనందం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. బార్ అసోసియేషన్‌లో నూతన నాయకత్వంతో మరింత పురో గతి సాధించాలనే ఆశాభావాన్ని సభ్యులు వ్యక్తం చేశారు.

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in

# ముఖ్యమంత్రి గారూ! అమరావతి పేరు చెప్పి

# రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేయడం భావ్యమా?

## - డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



**వేంపల్లె -సూర్య వాస్తవం**
చంద్రబాబు ప్రభుత్వం అమరావతి పేరు చెప్పి రాష్ట్రాన్ని అప్పుల కుప్పచేయడం ఏ మాత్రం భావ్యం కాదని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. సోమవారం వేంపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పై కాగ్ అక్షింతలు వేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక క్రమశిక్షణ లేదని,రాష్ట్రానికి ఆర్థిక స్థిరత్వం లేదని, రాష్ట్ర భవిష్యత్తు అంధకార బంధురమని 2024- 25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కాగ్ నివేదిక వ్యాఖ్యానించడం జరిగింది. ఇప్పటికే అటు ప్రత్యక్ష అప్పులు ఇటు పరోక్ష అప్పులతో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకు పోయింది. ఈ నేపథ్యంలో గోరుచుట్టు మీద రోకటి పోటులా రాజధాని అమరావతి నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు నుంచి 29 వేల కోట్ల రూపాయలు, హడ్కో నుంచి 11 వేల కోట్ల రూపాయలు, జర్మనీకి చెందిన కె ఫ్ వై బ్యాంకు నుండి 5వేల కోట్ల రూపాయలు,నాబార్డ్ నుండి పదివేల కోట్ల రూపాయలు,ఎన్ ఏ బి ఎఫ్ ఐడి బ్యాంకు నుండి 7000 కోట్ల రూపాయలు,ఏ పి పి ఫ్ సి నుండి 1500 కోట్ల రూపాయలు,మొత్తం కలిసి 63500 కోట్ల రూపాయలు అప్పు చేయడం గర్హ నీయమని తులసిరెడ్డి ఆవేదన వెలబుచ్చారు.

ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో సెక్షన్ 94 సబ్ సెక్షన్ 3 ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాజధానిలో రాజభవన్,రాష్ట్ర సచివాలయం, అసెంబ్లీ శాసనమండలి భవనం, హైకోర్టు, తదితర మౌలిక సదుపాయాలకు కేంద్ర ప్రభుత్వం గ్రాంట్ ఇవ్వాలని స్పష్టంగా పేర్కొనడం జరిగిందని తులసిరెడ్డి గుర్తు చేశారు. పదేపదే డబుల్ ఇంజన్ పాట పాడుతున్న చంద్రబాబు ప్రభుత్వం కేంద్రం నుండి చట్టప్రకారంగా రావలసిన గ్రాంట్ ను ఎందుకు తెప్పించలేకపోతున్నారని తులసి రెడ్డి నిలదీశారు. బిజెపి మోసగారితనం,టిడిపి చేతకానితనానికి ఇది ప్రత్యక్ష నిదర్శనం అన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఐపి పెట్టిందా అని తులసిరెడ్డి ఎద్దేవా చేశారు.

తెలంగాణ సచివాలయాన్ని కేవలం 28 ఎకరాలలో నిర్మించడం జరిగింది . తెలంగాణ రాష్ట్రంలో సచివాలయం, రాజభవన్,హైకోర్టు,అసెంబ్లీ ఇవన్నీ కూడా కేవలం 300 ఎకరాలలో నిర్మించడం జరిగింది . అలాంటిది ఆంధ్రప్రదేశ్ రాజధానికి తొలి విడతలోనే రైతుల నుండి 34,823 ఎకరాలు సేకరించడం జరిగింది . ఇది కాక 18925 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉంది.రెండు కలిసి తొలి విడతలోనే 53,745 ఎకరాల భూమి ఉంది.ఈ నేపథ్యంలో మళ్లీ 44677 ఎకరాలు అవసరమా అని తులసి రెడ్డి సూటిగా ప్రశ్నించారు.రాష్ట్ర ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నదా ? ముఖ్యమంత్రి రియల్ ఎస్టేట్ వ్యాపారా?అని తులసి రెడ్డి ప్రశ్నించారు.

తెలంగాణ రాష్ట్రంలో 616 కోట్ల రూపాయల ఖర్చుతో శాశ్వత సచివాలయాన్ని, ఢిల్లీలో 900 కోట్ల రూపాయల ఖర్చుతో శాశ్వత పార్లమెంటు భవనాన్ని నిర్మించగా ఆంధ్రప్రదేశ్లో తాత్కాలిక సచివాలయాన్ని రు 1151 కోట్లతో నిర్మించడం జరిగింది . మళ్లీ ఇప్పుడు శాశ్వత సచివాలయం కోసం రు 4689 కోట్లు ఖర్చు చేస్తారట! ఇంత దుబారా అవసరమా అని తులసి రెడ్డి ప్రశ్నించారు.

అద్భుతమైన భవనాలకు సైతం చదరపు అడుగుకు 1800 రూపాయలు నుండి 4500 ఖర్చు అవుతుంది.కానీ ఆంధ్రప్రదేశ్లో సచివాలయానికి చదరపు అడుగుకు 8339 రూపాయలు, హైకోర్టుకు 7286 రూపాయలు, అసెంబ్లీకి 10244 రూపాయలు ఖర్చు చేయడాన్ని దుబారా అనాలనా లేక అవినీతి అనాల్నా అని తులసిరెడ్డి ప్రశ్నించారు.

తెలంగాణలో అద్భుతమైన సచివాలయాన్ని రెండు సంవత్సరాలలో, ఢిల్లీలో అద్భుతమైన పార్లమెంటు భవనాన్ని మూడు సంవత్సరాలలో పూర్తిచేసి జాతికి అంకితం చేయడం జరిగింది . కానీ ఆంధ్రప్రదేశ్లో 11 సంవత్సరాల అయినా రాష్ట్ర సచివాలయం పూర్తి కాలేదు . ఇందులో ఆరు సంవత్సరాలు చంద్రబాబు పాలన. కేవలం రాజధాని డిజైన్లు తయారు చేసేందుకు 402 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం గర్హ నీయం.

రాజధాని విషయంలో అటు వైకాపా పార్టీ, ఇటు తెలుగుదేశం పార్టీ దొందు దొందే అని తులసి రెడ్డి అన్నారు. మూడు ముక్కలాటతో వైకాపా ప్రభుత్వం రాష్ట్రానికి అన్యాయం చేయగా, అరచేతిలో వైకుంఠం చూపిస్తూ చంద్రబాబు కాలం గడుపుతున్నాడని తులసి రెడ్డి అన్నారు. ఇప్పటికైనా రాజధాని కోసం అప్పు తేవడం మానుకొని, కేంద్ర ప్రభుత్వం నుండి చట్ట ప్రకారంగా గ్రాంట్ తెప్పించి వీలైనంత త్వరలో రాజధాని అమరావతిని నిర్మించాలని తులసి రెడ్డి ప్రభుత్వానికి సూచించారు.



## జిల్లా పోలీస్ గ్రీవెన్స్ కార్యక్రమంలో

# 98 వినతులు స్వీకరణ

### పిటీషన్లకు త్వరితగతిన పరిష్కారం చూపాలని

### ఆదేశాలు జారీ చేసిన జిల్లా ఎస్పీ పి.జగదీష్

**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం :**
అనంతపురం జిల్లా ఎస్పీ పి. జగదీష్ సోమవారం నాడు స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ ప్రజల నుండి వివిధ సమస్యలపై 98 అర్జీలను స్వీకరించారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విని, వాటిని తక్షణమే పరిశీలించి చట్టపరిధిలో పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా...ఈ కార్యక్రమానికి హాజరైన పిటిషనర్లు మరియు వారి వెంట వచ్చిన వారికి ఇస్కాన్ సంస్థ వారి సహకారంతో ఉచిత భోజన ఏర్పాట్లు చేయడం జరిగింది. పోలీసు అధికారులు పాల్గొని స్వయంగా వారే భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా ప్రజలు జిల్లా పోలీస్ యంత్రాంగానికి మరియు ఇస్కాన్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పిజిఆర్ఎస్ కార్యక్రమంలో అనంతపురం అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



# చక్రాయపేట మండలంలో తీవ్ర సాగునీటి ఎద్దడి

### నీటి ట్యాంకర్ల ద్వారా తమ పంటలను కాపాడుకుంటున్న రైతులు

### సమస్యను వెంటనే పరిష్కరించాలని జడ్పీ సమావేశంలో

### కలెక్టర్ ను కోరిన జడ్పిటిసి తాటిగుట్ల శివప్రసాద్ రెడ్డి

**చక్రాయపేట-సూర్య వాస్తవం**
చక్రాయపేట మండలంలో తీవ్ర సాగునీటి ఎద్దడి నెలకొందని జడ్పిటిసి తాటిగుట్ల శివప్రసాద్ రెడ్డి తెలిపారు. మండలంలోని అన్ని పంచాయతీల లోని చెరువులు నీరు లేక ఎండిపోయాయని అన్నారు. దీంతో భూగర్భ జలాలు అడుగంటి పోయాయని తెలిపారు. భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో బోర్లలో నీటి మట్టం తగ్గుముఖం పట్టిందన్నారు. దీంతో సాగునీటి సమస్య తీవ్రంగా నెలకొందని తెలిపారు. మామిడి చెట్లు, చీని చెట్లు తదితర పంటలకు సాగునీరు అందక చెట్లు ఎండిపోతున్నాయని అన్నారు. కొందరు రైతులు వేలకు వేలు డబ్బులు వెచ్చించి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసి తమ పంటలను కాపాడుకుంటున్నారని తెలిపారు. వెలిగల్లు నీళ్లు వస్తే బోర్లలో నీటి మట్టం పెరుగుతుందని తెలిపారు. వెలిగల్లు నీళ్లు బోరెడ్డిపల్లె చెరువుకు, అక్కడ నుంచి వరికుంటపల్లె చెరువు కు, అక్కడ నుంచి సురభి, మహదేవపల్లె, గంగారపు వాండ్ల పల్లి, కుప్పం,




నెరుసుపల్లె చిలేకాంపల్లె పంచాయతీ లలోని చెరువులకు నీరు వస్తే భూగర్భ జలాలు పెరిగి బోర్లలో నీటి మట్టం పెరుగుతుందని తెలిపారు. ఈ విషయం పై కడప జడ్పీ సమావేశంలో కలెక్టర్ దృష్టికి, ఎంపీ దృష్టికి, ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లినట్లు జడ్పిటిసి శివప్రసాద్ రెడ్డి తెలిపారు. అధికారులు తక్షణమే స్పందించి చక్రాయపేట మండలంలో సాగునీటి సమస్యలను పరిష్కరించి రైతులను ఆదుకోవాలని జడ్పిటిసి తాటిగుట్ల శివప్రసాద్ రెడ్డి కోరారు.

# ఆలయ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

## గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణ పనులను పరిశీలించిన దేవిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి

**సింహాద్రిపురం - సూర్య వాస్తవం**
సింహాద్రిపురం మండలంలోని బిదినంచర్ల గ్రామంలో నూతన హంగులతో నిర్మాణం చేపడుతున్న శ్రీ యేనేమీద గంగమ్మ తల్లి దేవస్థానం వద్ద జరుగుతున్న విగ్రహ ప్రతిష్టాపన మరియు ఆలయ నిర్మాణ పనులను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సింహాద్రిపురం మండల అధ్యక్షుడు దేవిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి లు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఏప్రిల్ 8వ తేదీ నుండి ప్రారంభం కానున్న కుంభాభిషేక మహోత్సవాలనేపథ్యంలో, అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను ఆయన శరవేగంగా పూర్తి చేయా లని, నిర్వాహకులకు సూచించారు. ఏప్రిల్ 8,2026 బుధవారం నుండి ఏప్రిల్ 10వ తేదీ శుక్రవారం వరకు మూడు రోజుల పాటు విగ్రహ ప్రతిష్టాపన,కుంభాభిషేక మహోత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయని, ఏప్రిల్ 10న ఉదయం 8 గంటల నుండి దేశీవాళీ వృషభ రాజములతో



బండలాగుడు పోటీలు నిర్వహించనున్నారు. ఈ పోటీల్లో విజేతలకు రూ. 75,000 వరకు నగదు బహుమతులు అందజేస్తారు. ఈ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాలకు మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి,కడప ఎంపీ వై.ఎస్.అవినాష్ రెడ్డి, ఇతర వైసీపీ నాయకులు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. భక్తులందరికీ ప్రతిరోజూ భోజన వసతి కల్పిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలుపుతూ, ప్రతిష్ట మహోత్సవానికి రానున్న ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిదినంచర్ల గ్రామ ప్రజలు,గ్రామ పెద్దలు ,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in

జనరల్ న్యూస్

మంగళవారం
31 మార్చి 2026


# ఆర్డీటి అనంత జిల్లాకు వరం

- లక్షలాది మంది జీవితాలను మార్చింది
- ఎఫ్‌సీఆర్‌ఏ ను పునరుద్ధరణ విషయంలో కలిసికట్టుగా పోరాడి విజయం సాధించాం
- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మౌలానా నవాజ్ బియాబానీ చిష్టిఉల్ ఖాద్రీ
- ఆర్ డి టి పరిరక్షణ కోసం చేపట్టే పాదయాత్ర కు రూ. 50 వేలు ఆర్థిక సాయం అందించిన మౌలానా
- ఆర్డిటి కోసం పోరాడిన వారిని ఘనంగా సన్మానించిన కనుంపల్లి గ్రామస్తులు





**అనంతపురం - సూర్య వాస్తవం :** అనంతపురం రూరల్ డెవల్‌పమెంట్ ట్రస్ట్(ఆర్డీటీ)కు నిధుల సమీకరణకు విదేశీ నిధుల రెన్యూవల్ (ఎఫ్‌సీఆర్‌ఏ)ను పునరుద్ధరణ విషయంలో కలిసికట్టుగా పోరాడి విజయం సాదించామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మౌలానా నవాజ్ బియాబానీ చిష్టిఉల్ ఖాద్రీ తెలిపారు. ఆదివారం నాడు కనుంపల్లి గ్రామస్తులు ఆర్డిటి కోసం పోరాడిన వారిని, ఆర్ డి టి పరిరక్షణ కోసం చేపట్టే పాదయాత్ర కు రూ. 50 వేలు ఆర్థిక సాయం అందించిన మౌలానా ను కనుంపల్లి గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మౌలానా మాట్లాడుతూ....అనంతపురం జిల్లాలో సుదీర్ఘకాలంగా సేవలందిస్తున్న రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ సాధించి, విదేశీ నిధుల సమస్యను పరిష్కరించిన నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ నిర్ణయం పేదలకు సేవలను కొనసాగించేందుకు దోహదపడిందని అన్నారు. గతంలో ఎఫ్ సి ఆర్ ఏ నిలిపివేత సమయంలో, సంస్థను రక్షించుకోవాలని ప్రజలు, సిబ్బంది పెద్ద ఎత్తున ర్యాలీలు, సభలు నిర్వహించి పాటు పడిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఆర్డీటీ నిర్వహించే ఆసుపత్రులు, పాఠశాలలు, శిక్షణ కేంద్రాలు లక్షలాది మంది జీవితాలను మార్చాయని అయన కొనియడారు. రాయలసీమ, తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో అత్యంత వెనుకబడిన సమాజాల అభ్యున్నతి కోసం ఈ సంస్థ లాభాపేక్ష లేకుండా పనిచేస్తోంది. విద్య, ఆరోగ్యం, మహిళా సాధికారత, వ్యవసాయ అభివృద్ధి, వికలాంగుల సంక్షేమం వంటి రంగాల్లో ఆర్డీటీ గణనీయమైన కృషి చేసిందని గుర్తు చేశారు.

# శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠంలో హుండీల లెక్కింపు



**బ్రహ్మంగారిమఠం - సూర్య వాస్తవం :** జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠం నందు 45 రోజుల వ్యవధిలో హుండీలను వీరబ్రహ్మేంద్రస్వామి మఠం మఠాధిపతులు శ్రీ శ్రీ వీరధర్మజ వెంకటాద్రి స్వాముల వారి ఆదేశాల మేరకు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం ప్రాంగణంలో లెక్కించగా 22,56,277/- ఆదాయం వచ్చినట్లు మఠం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి తెలిపారు. గర్భాలయంలోని హుండీలు మరియు శ్రీ కనుమ పోలేరమ్మ దేవత దేవాలయం హుండీలతో కలిపి బంగారం 58గ్రాముల. 100మిల్లిగ్రాములు, వెండి 52 గ్రాములు వచ్చియున్నది. ఈ కార్యక్రమంలో భక్తులు, మరియు సేవకులు , ఆలయ సిబ్బంది మరియు దేవాదాయ ధర్మాదాయ శాఖ పర్యవేక్షణ అధికారి పకీరుపల్లి, శ్రీ రామాలయము , కార్యనిర్వాహణ అధికారి సురేష్ కుమార్ రెడ్డి సమక్షంలో లెక్కించడం జరిగినది.

# తిరుపతి-నెల్లూరు జిల్లాలకు డయాలిసిస్ యంత్రాల భారీ విరాళం

- ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో చాగణం లలితమ్మ భాస్కరరావు మెమోరియల్ ట్రస్ట్ కీలక ప్రకటన
- రూ.35.45 లక్షల విలువైన నాలుగు యంత్రాల అందజేత



**పెళ్లకూరు -సూర్య వాస్తవం :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయుడుపేట పర్యటన సందర్భంగా ప్రజా ఆరోగ్య రంగానికి ఊతమిచ్చే విధంగా ఒక కీలక ప్రకటన వెలువడింది. పెళ్లకూరు మండలంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న లిచాగణం లలితమ్మ భాస్కరరావు మెమోరియల్ ట్రస్ట్‌లి ఆధ్వర్యంలో పేద ప్రజల వైద్య అవసరాలను దృష్టిలో పెట్టుకుని గణనీయమైన విరాళాన్ని ప్రకటించారు. ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ శ్రీ చాగణం గౌరీశంకర్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కలిసి ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రజా ఆరోగ్య సేవలను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో రూ. 35,45,000 విలువ గల మొత్తం నాలుగు డయాలిసిస్ యంత్రాలను ప్రభుత్వ ఆసుపత్రులకు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ యంత్రాల్లో రెండు తిరుపతి జిల్లాకు, మరిన్ని రెండు నెల్లూరు జిల్లాకు కేటాయించనున్నట్లు వివరించారు. ప్రస్తుతం కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న రోగుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో డయాలిసిస్ సేవలు అందుబాటులో ఉండటం ఎంతో అవసరమని, ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఈ సేవలు అందడం ద్వారా వారికి గొప్ప ఉపశమనం లభిస్తుందని ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్ట్ తరఫున చేపడుతున్న సేవా కార్యక్రమాలను ముఖ్యమంత్రికి వివరించగా, ఆయన ఈ దాతృత్వ కార్యక్రమాన్ని అభినందించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం సామాజిక సేవా సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని, సమాజంలో మరింత మంది దాతలు ఇటువంటి సేవా కార్యక్రమాలకు ప్రేరణ పొందాలని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. అనంతరం ట్రస్ట్ ప్రకటించిన విరాళాన్ని అధికారికంగా స్వీకరించిన ఆయన, సంబంధిత జిల్లాల కలెక్టర్లకు అవసరమైన తదుపరి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. డయాలిసిస్ యంత్రాల అందుబాటులోకి రావడం ద్వారా తిరుపతి మరియు నెల్లూరు జిల్లాల్లోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్న రోగులకు మెరుగైన వైద్య సేవలు అందే అవకాశాలు పెరుగుతాయని వైద్య వర్గాలు పేర్కొంటున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే పేద రోగులు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లాల్సిన అవసరం తగ్గి, ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే నాణ్యమైన చికిత్స పొందగలరని అభిప్రాయపడుతున్నారు. ఇక ప్రజా సేవ పట్ల అంకితభావంతో చాగణం లలితమ్మ భాస్కరరావు మెమోరియల్ ట్రస్ట్ చేపడుతున్న ఈ కార్యక్రమం సామాజిక బాధ్యతకు ఒక మంచి ఉదాహరణగా నిలుస్తుందని స్థానిక ప్రజలు ప్రశంసిస్తున్నారు. ఆరోగ్య రంగంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగితే సమాజంలో అనేక మంది పేద రోగులకు నూతన జీవం లభిస్తుందని వారు పేర్కొంటున్నారు.

## రక్తదానం కోసం యువత

# కులమతాలకు అతీతంగా ముందుకు రావాలి

- తలసీమియా చిన్నారుల రక్తదానం కోసం పిలుపు నిచ్చిన టిప్పు సుల్తాన్ మానవతా రక్తదాన సంఘం అధ్యక్షుడు ఉమర్ ఫారూఖ్ ఖాన్




**హిందూపురం - సూర్య వాస్తవం :** శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం తాలూకా లేపాక్షి మండలశీ లోని ఆశ్రయ సేవా ట్రస్ట్ ఆరవ వ వార్షికోత్సవ వేడుక ఆర్ ఎల్ హెచ్ ఫంక్షన్ హాల్ లో సామాజిక సేవకురాలు నళినాక్షి శివకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సామాజిక సేవకుడు ఉమర్ ఫారూఖ్ ఖాన్ పాల్గొని తలసీమియా చిన్నారుల రక్తదానం కోసం పిలుపు నిచ్చారు టిప్పు సుల్తాన్ మానవతా రక్తదాన సంఘం అధ్యక్షుడు ఉమర్ ఫారూఖ్ ఖాన్ మాట్లాడుతూ..... సామాజిక సేవ తో సమాజంలో కులాలు మతాల మధ్య స్నేహం సామరస్యం సోదర భావం పరమత సహనం పెంపొందించవచ్చని రక్తదాన శీ తో సమాజంలో తలసీమియా చిన్నారుల మరణాలను అరికట్టవచ్చని ప్రసవాలు శస్త్ర చికిత్సలకు ఆదుకోవచ్చని అన్నారు రక్తదానం కోసం యువత కులమతాలకు అతీతంగా ముందుకు రావాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు ఆశ్రయ సామాజిక సేవా సంస్థ సేవలను కొనియాడారు అనంతరం ఉమర్ ఫారూఖ్ ఖాన్ సేవలకు ఆశ్రయ ట్రస్టు నిర్వాహకులు సేవా రత్న పురస్కారం 2026 తో సత్కరించారు ఆశ్రయ సేవాసంస్థ నలినాక్షి శివకుమార్ మాట్లాడుతూ ఉమర్ ఫారూఖ్ ఖాన్ గారు 64 సార్లు రక్తదానం చేసి దాదాపు ఇప్పటి వరకు 24వేల మంది తలసీమియా బాధితులకు ప్రసవాలకు శస్త్ర చికిత్సలకు దాతల ద్వారా రక్తం సేకరించి అందించారని ఒక వెయ్యికి పైగా కోవిడ్ మహమ్మారి సమయంలో మరియు అనాధ శవ అంత్యక్రియలు కుల మతాలకు అతీతంగా నిర్వహించారని ఆయనను సత్కరించటం మా అదృష్టమనిఅన్నారు

కార్యక్రమ వివరములు:
సాశీస్కృతిక కార్యక్రమములు
ఆదర్శ దంపతులు పురస్కారం (పెళ్లి అయి 50 ఏళ్లు పైబడిన వారికి
సహస్ర చంద్ర దర్శన పురస్కారం 90 ఏళ్లు పై బడినవారికి .
సేవారత్న పురస్కారం (స్వార్థం లేకుండా సమాజానికి మంచి చేసేవారికి బాల ప్రతిభ పురస్కారం (15 ఏళ్ల లోపు ప్రత్యేక సాధన చేసిన పిల్లలకుఅంతే కాకుండా కళా సేవా రత్న, సాధక రత్న, యువ కళా ప్రతిధ ప్రకృతి ప్రేయుడు అలా వారి వారి విభాగాలకు సంధింధించిన పురస్కారాలు.. కార్యక్రమానికి వచ్చిన వారందరికీ మధ్యాహ్నం భోజనప్రసాదశీ అందజేశారు. ఈ కార్యక్రమంలోఅధ్యక్షులు: చిక్క రుద్రప్ప సంస్థాపకులు : శివకుమార్ (బాబు) కల్లూరు రాఘవేంద్రరావు బెంగళూరు, జీఎస్. లలితమ్మ: బెంగళూరు, ఎంవీ. విజయకుమార్ మల్లేకావు, . జగదీష్, ముదిరెడ్డిపల్లి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సభలో కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు

- డీఎస్పీ చెంచుబాబు
- ఎండను లెక్కచేయని సిబ్బంది -
- భద్రతలో అప్రమత్తంగా వ్యవహరించిన పోలీసులు
- డీఎస్పీ చెంచుబాబు పర్యవేక్షణలో శాంతియుతంగా ముగిసిన కార్యక్రమం



**నాయుడుపేట- సూర్య వాస్తవం:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్న టిడ్కో గృహాల ప్రారంభోత్సవ సభలో పోలీసు శాఖ కట్టుదిట్టమైన బందో బస్తు ఏర్పాటు చేసి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వ హించింది. తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు నాయుడుపేట పట్టణ సమీపంలోని బిరదవాడ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో భద్రతా చర్యలను అత్యంత పటిష్ఠంగా అమలు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుంచి భారీ సంఖ్యలో ప్రజలు తరలి వచ్చిన నేపథ్యంలో నాయుడుపేట డీఎస్పీ చెంచుబాబు ఆధ్వర్యంలో పోలీసులు ముందస్తు ప్రణాళికతో బందోబస్తు నిర్వహించారు. సభ ప్రాంగణం, హెలిప్యాడ్ పరిసరాలు, రహదారులు మరియు ముఖ్య కూడళ్ల వద్ద ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేసి ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వర్తించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ పోలీస్ సిబ్బంది అలసటను లెక్కచేయకుండా తమ బాధ్యతలను సమర్థంగా నిర్వ హించారు. గంటల తరబడి విధులు నిర్వహించిన ప్పటికీ చిరునవ్వుతో సేవలందిస్తూ ప్రజలకు మార్గనిర్దేశం చేశారు. దీంతో సభకు వచ్చిన ప్రజలు పోలీసుల సేవా భావాన్ని ప్రశంసించారు. సూళ్లూరుపేట సీఐ మురళీకృష్ణ, నాయుడుపేట టౌన్ సీఐ వెంకటేశ్వర్లు, రూరల్ సీఐ సంగ మేశ్వరరావు తదితర అధికారులు, ఎస్సైలు, కానిస్టేబుళ్లు సమన్వయంతో పనిచేసి బందోబస్తును సమర్థంగా నిర్వహించారు. ట్రాఫిక్ నియంత్రణలో కూడా పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకొని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేశారు. సభ ప్రాంగ ణంలో భద్రతా ప్రమాణాలను అత్యంత కట్టుదిట్టంగా అమలు చేయడంతో కార్యక్రమం మొత్తం ప్రశాంతంగా, క్రమశిక్షణతో కొనసాగింది. ముఖ్యమంత్రి రాకపోకల సమయంలో కూడా పోలీసులు అప్రమత్తంగా వ్యవహ రించి ఎలాంటి అంతరాయం కలగకుండా చూసుకు న్నారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖ పనితీరును పలువురు ప్రజాప్రతినిధులు మరియు అధికా రులు అభినందించారు. సభలో పాల్గొన్న ఎమ్మెల్యే కూడా పోలీసుల సమర్థతను కొనియాడుతూ, ఎండను లెక్కచేయకుండా విధులు నిర్వహించిన సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా పోలీస్ సిబ్బందిని ప్రశంసిస్తూ వారి కృషి వల్లే కార్యక్రమం విజయవంతంగా జరిగిందన్నారు. ప్రజల భద్రత కోసం పోలీసులు చూపుతున్న నిబద్ధత అభినందనీయమని పేర్కొన్నారు. మొత్తంగా పోలీసుల సమర్థ నిర్వహణ, క్రమశిక్షణతో చేసిన బందోబస్తు వల్ల సీఎం సభ ఎలాంటి అవాంతరాలు లేకుండా విజయవంతంగా ముగిసింది. ప్రజల భద్రతకు అంకితభావంతో పనిచేసిన పోలీస్ సిబ్బంది సేవలను ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కొనియాడారు.

# దర్గా కమిటీ మెంబర్స్ కుటుంబ సభ్యులకు సన్మానం



**గుత్తి - సూర్య వాస్తవం :** గుత్తి ఆర్ఎస్ హజరత్ మాబు సుబహాని నాలుగడ్డ వీధి దర్గా కమిటీ అధ్యక్షులు, సభ్యులు ఆ ధ్వర్యంలో వెళ్తున్న దర్గా కమిటీ సె క్రెటరీ, దుర్గా కమిటీ మెం బర్స్ వాళ్ళకుటుంబ సభ్యుల తో ఆ జాతులకు పోతున్న సందర్భంగా వారికి దర్గా కమిటీ తరఫున నుండి సన్మాన కార్యక్రమం నిర్మించడం నిర్వ చించడం జరిగింది. ఈ సందర్భంగా దర్గా కమిటీ అధ్యక్షులు మాట్లాడు తూ నుంచి వెళ్తున్న హజ్ యాత్రకు వెళుతున్నటువంటి మా సభ్యులను మహత్యం చేయాలని వారి దువా లు చేయాలని మరియు వాళ్ళ మాదిరి అందరినీ కూడా నా దేవుడు హ జ్ యాత్ర కోసం వెళ్లడానికి అం దర్నీ కూడా ఆ దేవుడు కల్పించాలని మ నసారా కోరుకుంటూ వారు హజ్జు యాత్రకు అల్లా చల్లని దీవెనలతో బజ్జీయాత్ర పూర్తిచేసుకుని తిరిగి స్వగ్రామానికి చేరుకోవాలని దేవుని ప్రార్థిస్తున్నారు. ఇట్లు దర్గా కమిటీ ప్రెసిడెంట్ ఎండి రియాజ్ సెక్రెటరీ సో స్వాగతుల ఖాన్ సిరాజ్ ఇనాద్ భా షా షేక్షావలి ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఉచిత పాలిసెట్ శిక్షణ

### - కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.శివ శంకర్



**సింహాద్రిపురం -సూర్య వాస్తవం** :గ్రామీణ, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థుల ఉన్నత విద్యా లక్ష్యాలకు చేయూతని చ్చేందుకు సింహాద్రిపురం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ముందడుగు వేసింది.పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థుల కోసం ఏప్రిల్ 4, 2026 నుండి కళాశాల ఆవరణలో ఉచిత పాలిసెట్ -2026 కోచింగ్ ప్రారంభించబడుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.శివ శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. అప్పీస్సి ఏపిపిఎస్సి ద్వారా ఎంపికైన అర్హత గల అధ్యాపకులచే నాణ్యమైన శిక్షణ అందించబడుతుందని, కోచింగ్‌కు హాజరయ్యే విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ చేయబడుతుందన్నారు. గతంలో విద్యార్థులు కడప, ప్రొద్దుటూరు వంటి దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని అయితే ఈ ఏడాది మార్పుల ప్రకారం పులివెందుల మరియు సింహాద్రిపురంలోనే పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు.ఈ సంవత్సరం పులివెందుల నియోజకవర్గంలో సుమారు 2000 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యే అవకాశం ఉందని,పులివెందుల మరియు సింహాద్రిపురం కేంద్రాల సమన్వయకర్తగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.శివ శంకర్ వ్యవహరిస్తుండగా, పులివెందుల కేంద్రం ఇంచార్జ్ గా జి.వెంకట సురేష్ రెడ్డి బాధ్యతలు నిర్వహిస్తారని అన్నారు.పాలిసెట్-2026 దరఖాస్తుకు చివరి తేదీ ఏప్రిల్ 4, 2026 తేదీ అని ఆసక్తి గల పదవ తరగతి విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు.

# భూ కబ్జాలపై రెవెన్యూ టాస్క్ ఫోర్స్ టీం ఏర్పాటు చేయాలి



**బ్రహ్మంగారిమఠం -సూర్య వాస్తవం :** బ్రహ్మంగారిమఠం మండల కేంద్రం స్థానిక నాలుగు రోడ్ల కుడలి నుండి ప్రదర్శనగా వెళ్లి రెవెన్యూ తాసిల్దార్ కార్యాలయం ఎదుట, భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు), సిపిఎం, వ్యవసాయ కార్మిక సంఘం (ఏ.ఐ.ఏ.డబ్ల్యూ.యు.) సంయుక్తంగా భూ సమస్యలపై "మహా ధర్నా" నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ... భూ సమస్యలపై దృఢమైన విశ్వాసంతో ప్రజలు పోరాడాలని పిలుపునిచ్చారు. గ్రామీణ పేదల భూముల రక్షణ ప్రభుత్వ తక్షణ కర్తవంగా నేడు ముందుకు వచ్చిందన్నారు. గ్రామీణ ధనిక పెత్తందారులు ల్యాండ్ మాఫియాలుగా మారి పేదల భూములు కబ్జాలు చేస్తూ శాంతిభద్రల సమస్యలు సృష్టిస్తున్నారని అటువంటి అరాచకాలకు పాల్పడుతున్న వారి ఆగడాలపై అధికారులు అడ్డుకట్ట వెయ్యాలన్నారు. గ్రామీణ పేదల జీవనోపాధికి ముప్పు కలిగిస్తున్న పెత్తందారులపై కఠినమైన క్రిమినల్ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కబ్జాదారులపై రెవెన్యూ టాస్క్ ఫోర్స్ ఏర్పాట్లు చేయాలని కోరారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం (ఏ.ఐ.ఏ.డబ్ల్యు.యు.) జిల్లా అధ్యక్షులు జి.శివకుమార్ మాట్లాడుతూ. .బ్రహ్మంగారిమఠం మండలంలోని ప్రభుత్వ భూమిని ప్రతి కుటుంబానికి పంపిణీ చేయాలని, 2006, 2007 అసైన్మెంట్ లబ్ధిదారులకు భూమి సర్వే చేసి భూమి హద్దులు చూపించాలని డిమాండ్ చేశారు. పేదల అసైన్మెంట్ భూములు ఆక్రమించిన భూ కబ్జాకోరులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కోర్టులో వ్యాజ్యం నడుస్తున్న భూములు, స్థలాలపై అక్రమంగా ఆన్లైన్ చేసే అధికారులపై చర్యలు చేపట్టాలని కలెక్టర్కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు హరి, గోవిందు, ఉపాధ్యక్షులు గండి సునీల్ కుమార్ సుబ్బమ్మ సహాయ కార్యదర్శులు నాగరాజు నరసింహ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షు లు రాహుల్, అజయ్ తదితరులు మాట్లాడారు. బ్రహ్మంగారిమఠం మండలంలోని సుమారు 20 గ్రాముల ప్రజలు మహాధర్నాలో పాల్గొన్నారు.

# మిట్టమల్లేశ్వరునికి విశేష పూజలు



**పులివెందుల -సూర్య వాస్తవం** :పులివెందుల పట్టణంలోని గుంత బజార్ సమీపంలో ఉన్న ఎంతో పురా తనమైన ప్రసిద్ధిగాంచిన శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో సోమవారాన్ని పురస్క రించుకొని శ్రీ మిట్టమ ల్లేశ్వరుని విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా తెల్లవారుజామున నుం డి స్వామి వారికి ప్రధాన అర్చకులు రుద్ర, శివ స్వాముల ఆధ్వ ర్యంలో స్వామివారికి పంచా మృత అ భిషేకం, భస్మాభిషేకం, సహస్ర నామ అష్టోత్తర శతనామావళి, భీష్మాభిషేకం, లింగాష్టకం తదితర పూజా కైకర్యాల అనంతరం మిట్ట మల్లేశ్వరుడు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శ నమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు మాట్లాడుతూ శివాలయంలో ప్రతిరోజు విశేష పూజలు ధూప, దీప, నైవేద్యాలు, ఘనంగా నిర్వహించడం జరు గుతోందని అన్నారు. సోమవారాన్ని పురస్కరిం చుకొని ఆలయానికి పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని పరమశివునికి ఎంతో నమ్మకంతో భక్తి శ్రద్ధలతో మొక్కులు చెల్లించి విశేష పూజలు నిర్వ హించడం జరుగుతుందన్నారు. అనంతరం అనంతరం ఆలయ నిర్వా హకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అంద జేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఎండొ మెంట్ సిబ్బంది ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఉపాధి హామీ బిల్లులు

# తక్షణమే కూలీల ఖాతాలో జమ చేయాలి

### - సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి చిన్నప్ప యాదవ్




**శింగనమల: సూర్య వాస్తవం :** సింగనమల మండల తాసిల్దార్ కార్యాలయం దగ్గర సిపిఐ ఆధ్వర్యంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఓబుల పతి అధ్యక్షతన నిరసన కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి చిన్నప్ప యాదవ్ పాల్గొని మాట్లాడుతూ, పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు ఇంటి స్థలాలు ఇవ్వాలి ప్రభుత్వమే పక్క గృహాలు ఉచితంగా కట్టించాలి విబిజీ రామ్ జి చట్టాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి తక్షణమే ప్రభుత్వం ఉపాధి హామీ బిల్లులు కూలీల ఖాతాలో జమ చేయాలి అని అన్నారు.గ్రామీణ పేదలు పట్టణ పేదలు చాలామంది కనీసం ఉండడానికి కూడా ఇంటి జాగా పక్కా ఇల్లు లేక చాలామంది బాడుగ ఇండ్లలో ఇరుకు గదుల లో అష్ట కష్టాలతో జీవనం కొనసాగిస్తున్నారు అందుకోసం పేదలకు కూట మీ ప్రభుత్వం చెప్పిన విధంగా ఇంటి స్థలాలు పక్కా గృహాలు ప్రభుత్వం తక్షణమే మంజూరు చేయాలి మరియు గ్రామీణ శ్రమ జీవుల జీవనముకు ఎంతో ఉపయోగపడే మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి హామీగ్యారంటీ పథకాన్ని నీరుగార్చాలని ఉద్దేశంతో మోడీ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వంపై అదనపు భారాలు వేసే విధంగా ఈ పథకాన్ని రూపొందించడం జరిగినది దీన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నాం ఎందుకనగా గతంలో కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు ఇస్తే ఈ కొత్త పథకంలో 60 శాతం మాత్రమే ఇవ్వడం జరుగుతుంది. ఇప్పటికే అప్పుల ఊబిలో కూరుకుపోయిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము 40% నిధులు వెచ్చించాలని ఈ చట్టం రూపకల్పన చేయడమైనది దానివల్ల ఉపాధి పథకం అనేది పేదలకు కేంద్ర విధానాల వల్ల భారీ నష్టం కలుగుతుంది గతంలో కూలీలకు గడార్లు, గంపలు, పారలు, తార్పాలిన్లు మెడికల్ కిట్లు, అందించేవారు ఈ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అవన్నీ అటకెక్కినాయి ఈ ప్రభుత్వముఈ పథకాన్ని తీసేయాలని కంకణం కట్టుకొని ప్రతి సంవత్సరం కేంద్ర బడ్జెట్లో నిధులు తగ్గించుకుంటూ పేదలనోట్లోమట్టికోడుతూ వస్తున్నది దీని వలన పేదల పైన క్రూరదాడి చేయడమే మోడీ ప్రభుత్వఎజెండా ఇప్పటికైనా కనువిప్పు కలిగి గతంలో వచ్చే నిధులు శాతాన్ని తగ్గించకుండా యధావిదంగా కొనసాగించాలి 200 రోజులు పని దినాలను పెంచాలి, కూలి 700 రూపాయలు ఇవ్వాలి, పని ప్రదేశాల్లో చనిపోయిన వ్యక్తి కుటుంబానికి పది లక్షల ఎక్స్ గ్రేషియాఇవ్వాలని చేనేత కార్మికులకు కూటమీ ప్రభుత్వం ఇస్తామన్న సంవత్సరానికి 36,000 చేనేత నేస్తం తక్షణమే ఇవ్వాలి మరియు రైతులు పంటలు గిట్టుబాటు లేక రైతన్నలు తీవ్ర నష్టాలు అప్పుల పాలవుతున్నారు తక్షణమే రైతులకు మద్దతు ధరలు ఇచ్చి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి చికెన్ బాష, సిపిఐ సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, నారప్ప, మరియు రామ సుబ్బారెడ్డి, రూపులా నాయక్, జయరాం నాయక్, రామాంజనేయులు, చెన్నప్ప, అజయ్ ,బాల్ రెడ్డి, కృష్ణ, వెంకటేష్ నాయక్, వెంకటేష్, హనుమప్ప, ఆదెన్న, తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌ను విమర్శించడానికేనా మీకు అధికారం ఇచ్చింది?

### - కూటమి ప్రభుత్వంపై వై. విశ్వేశ్వరరెడ్డి నిప్పులు



**ఉరవకొండ - సూర్య వాస్తవం** :ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వైసీపీ ఇంచార్జ్ వై విశ్వేశ్వర రెడ్డి స్థానిక వైసీపీ కార్యాలయంలో ప్రెష్ మీట్ నిర్వహించారు. మీడియాతో మాట్లాడుతూ అమరావతి ప్రాంతంలో తాత్కాలిక అసెంబ్లీ హైకోర్టు అంటూ 2014 నుంచి 2019 వరకు దేశంలో నెంబర్ వన్ రాజధాని అంటూ గ్రాఫిక్స్ తో టీడీపీ కాలయాపన చేసింది. అమరావతి కోసం ప్రత్యేక శాసనసభ సమావేశం అంటూ డ్రామా చేశారు. 5గంటల సమావేశంలో 4గంటలు జగన్ పై పద్యాలు చెప్పారు. రాజధాని ప్రకటనకు ముందే టీడీపీకి చెందిన వారు మరియు వారికి సన్నిహితులు అక్కడ భూములు కొనుగోలు చేశారని (ఇన్సైడర్ ట్రేడింగ్ ), ఇది కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసమే జరిగిందని వైసీపీ ఆరోపిస్తుంది. అమరావతి ఎంపికలో అవినీతి జరిగిందని వైసీపీ గట్టిగా నమ్ముతుంది. రాజధాని పేరుతో దోపిడీని వైసీపీ అధినేత జగన్ మోహనరెడ్డి ఆధారాలతో టీడీపీ నీ విమర్శిస్తున్నారని అన్నారు. ప్రజలు మీకు అధికారం ఇచ్చింది. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ని విమర్శంచడానికి కాదు. మంచి పాలన, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి అని వై విశ్వేశ్వరరెడ్డి ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలు గాలికి వదిలేశారు. యుద్ధం కారణంగా గ్యాస్ సిలిండర్ దొరకడం లేదు, పెట్రోల్ సమస్య వస్తుందని సామాన్య ప్రజలు భయబ్రాంతులకి గురివుతుంటే మీరు రాజధాని అమరావతి పై ప్రత్యేక శాసనసభా కార్యక్రమం అంటూ జగన్ పై విమర్శలు చేయడానికి సరిపోయింది ఇంకా ఎన్ని రోజులు జగన్ ని విమర్శిస్తారు. అంటూ ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వైసీపీ ఇంచార్జ్ ప్రభుత్వాన్ని ఎండగట్టాడు. ఇకనైనా ఇలాంటి డ్రామాలకు తెరధించి పాలన పై దృష్టి పెట్టాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి సీపీ వీరన్న, రాష్ట్ర ఎస్ సి సెల్ ప్రధాన కార్యదర్శిలు, బసవరాజు, ఎర్రిస్వామి, ఎంపీపీ నరసింహులు, మూలగిరిపల్లి ఓబన్న, పట్టణ అధ్యక్షులు ఈడీగా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రీ సర్వేతో భూ వివాదాలకు తావు లేదు...

### తహసీల్దార్ ఎం శ్రీనివాసులు



**దక్కిలి- సూర్య వాస్తవం**:మండలంలో జరుగుతున్న నాలుగో విడత భూములు రీ సర్వే కార్యక్రమన్ని సోమవారం దక్కిలి మండల తహసీల్దార్ ఎం. శ్రీనివాసులు పరిశీలించారు. ఈ సందర్భంగా భూములకు సంబంధించిన దీర్ఘకాలిక సమస్యలకు రీ సర్వే ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుందని తహసీల్దార్ తెలిపారు.

మండలంలోని మార్లగుంట గ్రామంలో జరుగుతున్న రీ సర్వే పనులను సోమవారం ఆయన స్వయంగా పరిశీలించారు. సర్వే ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు, ఎటువంటి అవకతవకలకు తావులేకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ, మండలంలో కొనసాగుతున్న నాలుగో విడత భూముల రీ సర్వే కార్యక్రమాన్ని పూర్తి పారదర్శకతతో నిర్వహించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. రైతులు,గ్రామస్థుల అభ్యంతరాలను సమగ్రంగా స్వీకరించి, వాటిని తక్షణమే పరిష్కరించే విధంగా సిబ్బందికి ఆదేశాలు జారీ చేశామన్నారు.భూ సరిహద్దులపై నెలకొన్న అనిశ్చితి, పాత రికార్డుల లోపాలు, వారసత్వ వివాదాలు వంటి సమస్యలకు రీ సర్వే సరైన పరిష్కారం చూపుతుందని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సర్వే నిర్వహించడం వల్ల భూముల ఖచ్చితమైన వివరాలు నమోదు అవుతాయని, భవిష్యత్తులో వివాదాలకు ఆస్కారం ఉండదన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ కార్యక్రమంలో ప్రజలు సహకరించాలని, అవసరమైన పత్రాలను సమయానికి అందించాలని కోరారు. ఎవరైనా తమ భూములకు సంబంధించిన అభ్యంతరాలు లేదా సందేహాలు ఉంటే సర్వే బృందాన్ని సంప్రదించాలని సూచించారు.గ్రామంలో సర్వే పనులు కొనసాగుతున్న తీరు పట్ల స్థానికులు సంతృప్తి వ్యక్తం చేస్తుండగా, సమస్యలు తక్షణ పరిష్కారం దిశగా ముందుకు సాగుతున్నాయని అధికారులు తెలిపారు. రీ సర్వే పూర్తి అయిన తర్వాత భూ రికార్డులు సక్రమంగా డిజిటలైజ్ చేయబడతాయని, దీనివల్ల భూ లావాదేవీలు మరింత సులభతరం అవుతాయని పేర్కొన్నారు.

# దాతల సహకారం ఎప్పటికి మరువలేనిది

### - మానవత మండల శాఖ అధ్యక్షులు డాక్టర్ యోగీశ్వర బాబు



**వేంపల్లె - సూర్య వాస్తవం:** మానవత్వంతో ముందుకు వచ్చి సహాయం అందించే దాతల సహకారం ఎప్పటికి మరువలేనిదని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మండల శాఖ చైర్మన్ చక్రపాణి రెడ్డి, మండల శాఖ అధ్యక్షులు డాక్టర్ యోగీశ్వర బాబు లు తెలిపారు. సోమవారం వారు రాజీవ్ నగర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న భవన నిర్మాణ పనులను వారు పరిశీలించారు. అనంతరం చక్రపాణి రెడ్డి, యోగీశ్వర బాబు లు మాట్లాడుతూ మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 8 బాడీ ఫ్రీజర్స్ లను నిల్వ ఉంచడానికి అవసరమైన భవనానికి దాతలు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించారని వారు కొనియాడారు. ఉషాకిరణ్ కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి 15000 రూపాయలు నగదును, చైతన్య స్కూలు కరస్పాండెంట్ చక్రపాణి రెడ్డి భవనానికి అవసరమైన రేకులు, సింగారెడ్డి సూరి, బ్రహ్మయ్య, నరసింహగౌడ్, టైల్స్ వీరా, గాజులపేట రమణ కలిసి ఇటుకలను, కొండూరు చైతన్య కుమార్,బత్తల చలపతి, నామా రమేష్ కలిసి ఇసుకను, బాబు 10 సీమెంటు బస్తాలు , శివశంకర్ రెడ్డి 10 సీమెంటు బస్తాలు, డాక్టర్ రాజారాం 10 సీమెంటు బస్తాలు భవన నిర్మాణానికి విరాళాలు అందించినట్లు తెలిపారు. దాతల సహకారంతో భవన నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నట్లు తెలిపారు. దాతల సహకారం ఎప్పటికి మరువలేనిదని అన్నారు. ఇంకా దాతలు ముందుకు వచ్చి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న పలు సేవా కార్యక్రమాలకు మద్దతుగా విరాళాలు అందించాలని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మండల శాఖ అధ్యక్షులు డాక్టర్ యోగీశ్వర బాబు పిలుపు నిచ్చారు. దాతలు ఎవరైనా సహాయం చేయడానికి 9849804120 నంబర్ ను సంప్రదించాలని కోరారు.

# వేసవి వినోదం సిద్ధం!

తెలుగు సినీ పరిశ్రమలో సంక్రాంతి, ఉగాది తర్వాత అత్యంత కీలకమైనది సమ్మర్ సీజన్. వచ్చే నెలలో స్కూలు, కాలేజీలకు దీర్ఘకాల సెలవులు ఉండటం, కుటుంబాలతో కలిసి బయటకు వెళ్లే అవకాశాలు ఎక్కువగా ఉండటంతో థియేటర్లకు ప్రేక్షకుల రాక సహజంగానే పెరుగుతుంది. ఒకప్పుడు ఈ వేసవి సీజన్ అంటే అగ్రహీరోల సినిమాల సందడి, భారీ ఓపెనింగ్స్ ఉండేవి. ఏ సినిమా ఎక్కువ వసూళ్లు సాధిస్తుందన్నదే పరిశ్రమలో హాట్‌టాపిక్‌గా ఉండేది. కొన్ని సంవత్సరాలుగా పాన్ ఇండియా ప్రాజెక్టులు, విడుదల తేదీల మార్పులు, ముఖ్యంగా ఐపీఎల్ మ్యాచ్‌ల ప్రభావం వల్ల వేసవిలో సినిమాల హడావుడి కాస్త తగ్గింది. ఈ ఏడాది మాత్రం చిన్నా, పెద్దా అనేక చిత్రాలు వేసవిని టార్గెట్ చేస్తూ సిద్ధమవుతున్నాయి.



మార్చి మొదటి వారంలోనే కొత్త సినిమాల జోరు మొదలైంది. లావణ్య త్రిపాఠి ప్రధాన పాత్రలో తెరకెక్కిన 'సతీ లీలావతి' మార్చి 6న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అదే రోజున శివాజీ, లయ నటించిన కుటుంబ కథా చిత్రం 'సాంప్రదాయని సుప్పిని సుద్దపూసని' కూడా థియేటర్లలోకి విడుదలైంది. 13న చిన్న చిత్రం 'బ్యాండ్ మేళం' వచ్చింది. ఉగాది రోజున 'ఉస్తాద్ భగత్‌సింగ్', 'ధురంధర్ 2' సినిమాలు విడుదలయ్యాయి. కేజీఎఫ్?'తో పాన్ ఇండియా హీరోగా ఎదిగిన యశ్ నటించిన 'టాక్సిక్' కూడా అదేరోజున విడుదల కావాల్సివుండగా, అనివార్య కారణాలతో వాయిదా పడింది.

ఏప్రిల్‌లో కూడా సినిమాల సందడి కొనసాగనుంది. శర్వానంద్ నటించిన 'బైకర్' ఏప్రిల్ 3న రానుంది. అదే రోజున సంగీత్ శోభన్ నటించిన 'రాకాస' విడుదలవుతోంది. నిఖిల్ సిద్ధార్థ నటించిన పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'స్వయంభు' 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. అదే రోజున అడివి శేష్ 'డెకాయిడ్' కూడా రానుంది. 30న రామ్‌చరణ్ నటించిన పీరియాడిక్ స్పోర్ట్స్ డ్రామా 'పెద్ది' విడుదల కానుంది.

ఈ వేసవికి రాబోతున్న ఏకైక పెద్ద సినిమా పెద్ది. రామ్‌చరణ్ పుట్టినరోజును పురస్కరించుకుని ఈ చిత్రం నుంచి నిర్మాతలు విడుదల చేసిన గ్లింప్స్ ఆకట్టుకునేలా ఉన్నాయి. 45 సెకండ్లు మాత్రమే ఉన్న ఈ గ్లింప్స్ ఆకట్టుకుంటోంది. 'కుస్తీ అంటే బంతితో బ్యాట్‌కు ఎదురెళ్లే ఆట కాదురా.. ప్రాణంతో చావుకు ఎదురెళ్లే ఆట.. ఇప్పుడు చెప్పు ఉంటావా పోతావా' అంటూ గంభీరమైన వాయిస్ ఓవర్ వస్తుండగా చరణ్ గ్రౌండ్‌లో ప్రత్యర్థితో తలపడడం చూపించారు. చివర్లో శ్రీకాకుళం యాసలో చూడు అమ్మి.. ఆటే నా పొగరు అంటూ చరణ్ నుంచి డైలాగులు వచ్చాయి. గదతో చేసే విన్యాసాలు కూడా ఉన్నాయి.

జీ స్టూడియోస్ సమర్పణలో నిహారిక తన పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై ఉమేష్‌కుమార్ బన్సాల్‌తో కలిసి నిర్మించిన చిత్రం 'రాకాస'. మానస శర్మ తెరకెక్కించిన ఈ చిత్రంలో సంగీత్ శోభన్, నయన్ సారిక జంటగా నటించారు. మదనపల్లిలోని ఎంఐటీఎస్ కాలేజ్‌లో నిర్మాతలు ట్రైలర్‌ను విడుదల చేశారు. లక్ష్మీ నరసింహా మూవీస్ సుబ్బారెడ్డి ఈ సినిమాను విడుదల చేస్తున్నారు.

నిఖిల్ సిద్ధార్థ్ కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న పీరియాడికల్ యాక్షన్ డ్రామా 'స్వయంభు'. భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో రూపొందింది. గత రెండేళ్లుగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా, విజువల్ ఎఫెక్ట్స్ పనుల కారణంగా పలుమార్లు వాయిదా పడుతూ వస్తోంది. ఏప్రిల్ 17న ఈ సినిమా విడుదల కానుంది. నిఖిల్ ఒక పవర్‌ఫుల్ వారియర్ పాత్రలో కనిపించబోతున్నారు.

దాదాపు మూడేళ్ల గ్యాప్ తర్వాత నాగశౌర్య 'బ్యాడ్ బారు కార్తీక్' మూవీతో రాబోతున్నాడు. గతేడాదే ఈ సినిమా షూటింగ్ పూర్తయినా విడుదల కాలేదు. 17న థియేటర్లలోకి రాబోతోంది. శ్రీరామనవమి సందర్భంగా విడుదల తేదీని చిత్ర యూనిట్ ప్రకటించింది. 'రంగబలి' సినిమా తర్వాత నాగశౌర్య నటించిన సినిమా ఇదే. దర్శకుడు రామ్ దేశిన తెరకెక్కించిన ఈ సినిమాలో నాగశౌర్య సరసన విధి యాదవ్ కథానాయిక.

టాలీవుడ్ మ్యూజిక్ డైరెక్టర్, సింగర్, నటుడు రఘు కుంచే కథానాయకుడుగా నటించిన చిత్రం 'గేదెల రాజు'. కాకినాడ తాలూకా అనేది ఉపశీర్షిక. చైతన్య మోటూరి ఈ సినిమాతో దర్శకుడుగా పరిచయమవుతున్నారు. రామచంద్రన్, టీనా, శ్రావ్య, శ్రీదివ్య, మౌనిక, వికాస్, రవి చిన్న బిల్లి, పుణ్యమంతుల, శ్రీకాంత్ అయ్యంగార్, మెహబూబ్ భాషా కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రం పాటలు సోషల్ మీడియాలో బాగా ట్రెండింగ్‌లో ఉన్నాయి.

## ఏప్రిల్ 10కి విడుదల



ప్రదీప్ రంగనాథన్ నటిస్తున్న తాజా చిత్రం 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ'ఐ×ఖ. విఘ్నేష్ శివన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో కృతి శెట్టి హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఎస్.జె. సూర్య ఒక కీలక పాత్రలో కనిపించనున్నారు. ఇటీవల ఈ సినిమా ఏప్రిల్ 3న రిలీజ్ కాబోతున్నట్లు ప్రకటించారు. అయితే చిత్రబృందం ఇప్పుడు కొత్త రిలీజ్ డేట్‌ను ప్రకటించింది. 'థియేటర్లలో ఒక బ్లాక్‌బస్టర్ అనుభూతికి సిద్ధంగా ఉండండి! 'హ్యాట్రిక్ బ్లాక్‌బస్టర్ హీరో' ప్రదీప్ రంగనాథన్ ప్రధాన పాత్రలో... ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం ఐ×ఖ, ఏప్రిల్ 10న థియేటర్లలో సంచలనం సృష్టించడానికి సిద్ధమైంది. శ్రీ పద్మిని సినిమాస్ ఆధ్వర్యంలో తెలుగులో ఘనంగా రిలీజ్ కానుంది' అని తెలిపారు.

## నితిన్ కొత్త సినిమా ప్రకటన



నితిన్ తాజాగా కొత్త ప్రాజెక్టును రివీల్ చేశారు. సోమవారం నితిన్ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ చిత్రబృందం ఈ కొత్త సినిమాను ప్రకటించారు. సూర్య దేవర నాగవంశీ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. ప్రొడక్షన్ నంబర్ 43గా రాబోతున్న ఈ చిత్రానికి డైరెక్టర్‌ను ఇంకా ప్రకటించలేదు. హీరోయిన్, ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను కూడా రానున్న రోజుల్లో ప్రకటించనున్నారు.





# రాయల్స్ రాజసం

- సమిష్టిగా రాణించిన రాజస్తాన్
- సూర్యవంశీ 15బంతుల్లోనే అర్థసెంచరీ
- చెన్నై సూపర్‌కింగ్స్‌పై ఎనిమిది వికెట్ల తేడాతో గెలుపు

**గౌహతి:** ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపిఎల్) ప్రారంభ మ్యాచ్‌లో రాజస్తాన్ రాయల్స్ సమిష్టిగా మెరిసింది. తొలుత బౌలింగ్‌లో బర్గర్, ఆర్చర్, రవీంద్ర జడేజా రాణించడంతో చెన్నై సూపర్ కింగ్స్(సిఎస్‌కె) 127పరుగులకే పరిమితం చేసిన రాజస్తాన్ రాయల్స్.. అనంతరం సూర్యవంశీ 15బంతుల్లోనే అర్ధసెంచరీతో రాణించడంతో ఆ లక్ష్యాన్ని 12.1ఓవర్లలోనే సునాయాసంగా ఛేదించింది. మ్యాచ్ ప్రారంభానికి ముందు వర్షం కురవడం, టాస్ గెలవడం రాజస్తాన్‌కు కలి సొచ్చింది. టాస్ గెలిచిన రాజస్తాన్ కెప్టెన్ రియాన్ పరాగ్ బౌలింగ్ ఎంచుకోగా... బౌలర్లు కెప్టెన్ నమ్మకాన్ని వమ్ము కానీయలేదు. చెన్నై బ్యాటర్లను క్రీజ్‌లో కుదురుకోనివ్వక... వరుసగా వికెట్ల పడగొట్టారు. దీంతో చెన్నై 19పరుగులకే 3వికెట్లు, ఆ తర్వాత 51 పరుగులకే సగం వికెట్లు కోల్పోయి స్వల్ప స్కోర్‌కే పరిమితమైంది. ఆ లక్ష్యాన్ని రాజస్తాన్ 12.1ఓవర్లలో కేవలం 2వికెట్లు కోల్పోయి సునాయాసంగా లక్ష్యాన్ని ఛేదించింది. సూర్యవంశీ అర్ధసెంచరీకి తోడు.. జైస్వాల్(38నాటౌట్), జురెల్(18), కెప్టెన్ రియాన్ పరాగ్(14నాటౌట్) మ్యాచ్‌ను ముగించాడు. అంతకుముందు టాస్ ఓడిన చెన్నై సూపర్‌కింగ్స్‌కు శుభారంభం దక్కలేదు. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్(6)తో కలిసి ఇన్నింగ్స్ ఆరంభించిన సంజూ శాంసన్(6)ను నంద్రె బర్గర్(2/26) బౌల్డ్ చేశాడు. డిఫెన్స్ ఆడాలనుకున్న అతడి అంచనా తప్పుగా బంతి ఆఫ్ స్టంప్‌ను గిరాటేసింది. ఆ తర్వాతి ఓవర్లో గైక్వాడ్‌ను ఆర్చర్ ఔట్ చేయగా.. ఆయుష్ మాత్రే(0)ను బర్గర్ పెవిలియన్ పంపాడు. బర్గర్, ఆర్చర్ విజృంభణతో పవర్ ప్లేలోనే నాలుగు వికెట్లు కోల్పోయి చెన్నై పీకల్లోతు కష్టాల్లో పడింది. ఆ దశలో ఇంప్యాక్ట్ ప్లేయర్ సర్ఫరాజ్ ఖాన్(17) జట్టును ఆదుకునే ప్రయత్నం చేశాడు. కానీ, సుదీర్ఘ విరామం తర్వాత రాజస్థాన్‌కు ఆడుతున్న జడేజా తొలి ఓవర్లోనే తన మ్యాజిక్ చూపించాడు. పెద్ద షాట్లకు సిద్ధమైన సర్ఫరాజ్‌ను ఎల్బీగా ఔట్ చేయగా.. చెన్నై 51కే ఐదు వికెట్లు కోల్పోయింది. సిక్సర్ బాదిన శివం దూబే(6)ను సైతం జడేజా ఔట్ చేసి చెన్నైని మరింత కష్టాల్లోకి నెట్టాడు. ప్రధాన ఆటగాళ్లు విఫలమైనా కార్తిక్ శర్మ(18), జేమీ ఓవర్టన్(43)లు చివరి వరకు క్రీజ్‌లో పాతుకుపోయారు. సందీప్ శర్మ ఓవర్లో బౌండరీతో చెన్నై స్కోర్ వంద పరుగులు దాటింది. అన్షుల్ కంభోజ్ (7నాటౌట్) రెండు ఫోర్లు బాదగా.. ఇన్నింగ్స్ ఆఖరి ఓవర్లో ఓవర్టన్ సిక్స్ బాది ఆ తర్వాత బంతికే ఔటయ్యాడు. దీంతో చెన్నై 19.4ఓవర్లలో 127 పరుగులకు కుప్పకూలింది. రాజస్తాన్ బౌలర్లు ఆర్చర్, బర్గర్, జడేజాకు రెండేసి, బ్రిజేష్, సందీప్, బిష్ణోరుకు ఒక్కో వికెట్ దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ బర్గర్‌కు దక్కింది.

### 15 బంతుల్లోనే సూర్యవంశీ అర్ధసెంచరీ

ఐపిఎల్ అరంగేట్రంలోనే వేగవంతమైన శతకంతో చరిత్ర సృష్టించిన 14ఏళ్ల వైభవ్ సూర్యవంశీ మరోసారి మెరిశాడు. గౌహతి వేదికగా చెన్నై సూపర్‌కింగ్స్‌తో సోమవారం జరిగిన తొలి మ్యాచ్‌లో అర్థ శతకంతో మెరిసాడు. ఆరంభం నుంచి సిక్స్‌లు, ఫోర్లతో చెన్నై సూపర్ కింగ్స్ బౌలర్లపై విరుచుకుపడిన ఈ లెఫ్ట్ హ్యాండర్ 15 బంతుల్లోనే అర్థ సెంచరీ అందుకున్నాడు. నూర్ అహ్మద్ వేసిన ఇన్నింగ్స్ 5వ ఓవర్లో రెచ్చిపోయిన వైభవ్ రెండు సిక్సర్లతో అర్థ సెంచరీ అందుకున్నాడు. తద్వారా రాజస్థాన్ తరఫున రెండో వేగవంతమైన, ఓవరాల్‌గా మూడో ఫాస్టెస్ట్ అర్థ సెంచరీతో మెరిసాడు. అండర్-19 ప్రపంచకప్ ఫైనల్లో శతకంతో భారత్‌ను విజేతగా నిలిపిన సంగతి తెలిసిందే.

### ధోనీ లేకుండా తొలిసారి..

ఐపిఎల్ చరిత్రలో చెన్నై సూపర్ కింగ్స్ ఎన్నడూ లేని విధంగా తొలి మ్యాచ్‌లో ధోనీ లేకుండా మ్యాచ్ ఆడింది. సుమారు 277 మ్యాచ్‌ల ఈ ఫ్రాంచైజీ ప్రస్తానంలో తొలిసారి ఓ మ్యాచ్‌లో ఎంఎస్ ధోని, సురేశ్ రైనా ఇద్దరూ లేరు. సీఎస్‌కే చరిత్రలో ఇప్పటివరకు ఒక్కసారి కూడా ఇలా జరగలేదు. ఐపిఎల్ 2026లో భాగంగా గౌహతి వేదికగా రాజస్థాన్ రాయల్స్‌తో సోమవారం జరిగిన మ్యాచ్‌లో ఈ సంఘటన చోటు చేసుకుంది. రైనా ఇప్పటికే ఐపిఎల్‌కు గుడ్‌బై చెప్పగా.. ధోని లీగ్‌లో కొనసాగుతున్నప్పటికీ గాయం కారణంగా ఈ సీజన్ తొలి రెండు వారాలకు దూరంగా ఉండనున్నాడు. ధోని-రైనా జోడీ సీఎస్‌కే విజయ ప్రస్తానంలో ప్రత్యేక గుర్తింపు కలిగి ఉన్నారు. ధోని సీఎస్‌కే సాధించిన ప్రతి విజయంలో కీలకంగా వ్యవహరిం చగా.. రైనా మిస్టర్ ఐపీఎల్‌గా పేరుగడించాడు.

### స్కోర్‌బోర్డు...

చెన్నై సూపర్‌కింగ్స్ ఇన్నింగ్స్: సంజు శాంసన్ (బి)బర్గర్ 6, గైక్వాడ్ (బి)ఆర్చర్ 6, ఆయుష్ మాత్రే (సి)ధృవ్ జురెల్ (బి)బర్గర్ 0, షార్ట్ (సి)జైస్వాల్ (బి)సందీప్ శర్మ 2, సర్ఫరాజ్ ఖాన్ (ఎల్‌బి)జడేజా 17, కార్తిక్ శర్మ (ఎల్‌బి)బ్రిజేశ్ శర్మ 18, దూబే (సి)బిష్ణోరు (బి)జడేజా 6, ఓవర్టన్ (రనౌట్) హెట్‌మైర్/జురెల్ 43, నూర్ అహ్మద్ (సి)జురెల్ (బి)ఆర్చర్ 1, హెన్రీ (సి అండ్ బి)బిష్ణోరు 5, కంబోజ్ (నాటౌట్) 7, అదనం 16. (19.4ఓవర్లలో ఆలౌట్) 127పరుగులు.

వికెట్ల పతనం: 1/14, 2/19, 3/19, 4/38, 5/51, 6/57, 7/74, 8/82, 9/94, 10/127

బౌలింగ్: ఆర్చర్ 4-0-19-2, బర్గర్ 4-0-26-2, బ్రిజేశ్ శర్మ 3-0-17-1, సందీప్ శర్మ 2.4-0-22-1, బిష్ణోరు 3-0-16-1, జడేజా 3-0-18-2.

రాజస్తాన్ రాయల్స్ ఇన్నింగ్స్: జైస్వాల్ (నాటౌట్) 38, సూర్యవంశీ (సి)సర్ఫరాజ్ (బి)కంబోజ్ 52, ధృవ్ జురెల్ (బి)కంబోజ్ 18, రియాన్ పరాగ్ (నాటౌట్) 14, అదనం 6. (12.1ఓవర్లలో 2వికెట్ల నష్టానికి) 128పరుగులు.

వికెట్ల పతనం: 1/75, 2/99

బౌలింగ్: హెన్రీ 3-0-40-0, ఖలీల్ 3-0-17-0, కంబోజ్ 3-0-27-2, నూర్ అహ్మద్ 2-0-24-0, ఓవర్టన్ 1-0-14-0, షార్ట్ 0.1-0-1-0.

# అమెరికా సామ్రాజ్యవాద కాంక్షతో యుద్ధం

**- ఇరాన్‌పై అమెరికా ఇజ్రాయిల్ దాడులను తిప్పి కొట్టాలి**
**- యునైటెడ్ జేఏసీ కన్వీనర్ జాఫర్**



**అనంతపురం - సూర్య వాస్తవం :**

అమెరికా తన సామ్రాజ్యవాద కాంక్షతో యుద్ధ వాతావరణం సృష్టించిందని యునైటెడ్ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ జాఫర్ మరియు విశ్రాంత ప్రొఫెసర్ మానవహక్కుల సంఘం రాష్ట్ర నాయకులు చంద్రశేఖర్ తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శనివారం అనంతపురం నగరంలోని ప్రెస్ క్లబ్ లో యునైటెడ్ జేఏసీ మరియు ప్రజాసంఘాలు , మానవతావాదులు , వివిధ రాజకీయనాయకులు ఆధ్వర్యంలో ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దాడులను ఖండిస్తూ ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశం లో యునైటెడ్ జేఏసీ నాయకులు ప్రజాసంఘాల నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యునైటెడ్ జేఏసీ కన్వీనర్ జాఫర్ మాట్లాడుతూ కేవలం అమెరికా తన స్వార్ధ రాజకీయాల కోసం ప్రపంచంలోని ఇతర దేశాలకు సంబంధించిన వారికి ఇబ్బందులకు గురిచేస్తుందని మండిపడ్డారు. సామ్రాజ్యవార్ధకాంక్షతో అను మాత్రమే అన్వాయుధాలను కలిగి ఉండాలని ఇతర దేశాలు కలిగి ఉంటే వారిపై యుద్ధం ప్రకటించి ప్రపంచ శాంతిని పూర్తిగా కోల్పోయే విధంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. అమాయకులైన వారిపై దాడులకు పాల్పడడం వారి ఆర్థిక మూలాలను ఇబ్బందులకు గురి చేయడం అక్కడి ప్రజల శాంతిని పూర్తిగా కోల్పోయే విధంగా వ్యవహరిస్తున్న తీరును తీవ్రంగా మండిపడ్డారు. ట్రంప్ తన స్వార్ధ ప్రయోజనాలతో అమెరికా ప్రజలను కూడా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తను చేస్తున్న యుద్ధంతో అక్కడి దేశంలోని 70 శాతం ప్రజలు పూర్తిగా వ్యతిరేకిస్తున్నారని ధ్వజమెత్తారు. దీని ద్వారా అనేక వర్గాలు పూర్తిగా నష్టపోతున్నాయని దీనిని వ్యతిరేకించా ల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మాజీ ప్రొఫెసర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ యుద్ధం ప్రపంచ శాంతికి తీవ్ర విఘాతం కలిగిస్తుందని తెలిపారు. ప్రపంచ దేశాలు దీనిని పూర్తిగా వ్యతిరేకిస్తున్న అమెరికా తన సామ్రాజ్యవాద కాంక్షతో ఇతర దేశాలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ జేఏసీ నాయకులు నగర మాజీ మేయర్ మొహమ్మద్ వసీం సలీం, మాజీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్, బాబాషా , సైపుల్ల బేగ్, శాలీ దాదా గాంధీ, ఐఎంఎం భాష, సిపిఎం రామిరెడ్డి, ఆవాజ్ వలి , శర్మాస్ వలి ,కేవీ రమణ ,జావిద్ , ఎంఆర్పిఎస్ మధు ,బహుజన నాయకులూ. శ్రీరాములు ,అడ్వకేట్ మలపాటి వేణుగోపాల్, అడ్వకేట్ శ్రీనివాసులు ,రైతుకూలీ సంగం కృష్ణ, టీచర్ రామాంజినేయులు , మహబూబ్ పీరా, రామ్మోహన్ యాదవ్, పద్మావతి, పార్వతి ప్రసాద్ ,వై ఎల్ రామాంజి నేయులు ,పూసల హనుమంతు, సిపిఐ లింగ మయ్య, అల్లీపీరా, కొర్రపాడు హుస్సేన్ పీరా, ఆది నారాయణ, ముస్తాఫా తదితరులు పాల్గొన్నారు.





# కష్టపడే ప్రతి ఒక్కరికీ అండగా నిలుస్తాం

**- టీడీపీ ఇన్‌ఛార్జి బీటెక్ రవి**

**- పార్టీ బలోపేతానికి విశేష కృషి చేసిన వారికి ఘన సన్మానం**

**వేంపల్లె - సూర్య వాస్తవం**



పార్టీ అభివృద్ధికి కష్టపడే ప్రతి ఒక్కరికీ అండగా నిలుస్తామని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బిటెక్ రవి) అన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పులివెందులలోని టిడిపి కార్యాలయంలో కార్యకర్తలకు, నాయకులకు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం టిడిపి వేంపల్లె పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక పులివెందుల నియోజకవర్గంలో అనేక విధాల అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారని, నియోజకవర్గంలోని ప్రజా సమస్యల పరిష్కారానికి ఇంఛార్జీ బిటెక్ రవి ఎనలేని కృషి చేస్తున్నారని తెలిపారు. అలాగే వేంపల్లె అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, గత ప్రభుత్వ హయాంలో అసంపూర్తిగా నిలిచిపోయిన అభివృద్ధి పనులను తమ ప్రభుత్వం పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు. పార్టీ అభివృద్ధికి, బలోపేతానికి సమిష్టిగా కృషి చేస్తామని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేస్తామని, బిటెక్ రవి నాయకత్వంలో పులివెందుల నియోజకవర్గం అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో వేంపల్లె టిడిపి నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ మహమ్మద్, బీసీ నాయకులు దక్కారమేష్ ను ఘనంగా సత్కరించారు.

# జూద శిబిరంపై పోలీసుల మెరుపు దాడి

**- ఎనిమిది మంది అరెస్ట్ - రూ.12,500 నగదు స్వాధీనం**

**- అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉక్కుపాదమే**

**- పులివెందుల అర్బన్ సీఐ శ్రీరామ్ హెచ్చరిక**



**పులివెందుల - సూర్య వాస్తవం:**

పులివెందుల పట్టణంలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారిపై పోలీసు యంత్రాంగం ఉక్కుపాదం మోపుతుందని పులివెందుల అర్బన్ సీఐ శ్రీరామ్ అత్యంత కఠినంగా హెచ్చరించారు.సోమవారం పట్టణంలోని క్రిస్టియన్ లైన్ ప్రాంతంలో రహస్యంగా జూదం ఆడుతున్నట్లు అందిన నమ్మదగిన సమాచారంతో పోలీసులు మెరుపు దాడి నిర్వహించారు.

ఈ దాడిలో జూదం ఆడుతున్న ఎనిమిది మందిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు సీఐ తెలిపారు. వారి వద్ద నుండి రూ.12,500 నగదును స్వాధీనం చేసుకున్నామని నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీరామ్ మాట్లాడుతూ పులివెందుల పట్టణ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారు ఎంతటి వారైనా వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు.

అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినా, లేదా అట్టి పనులను వెనుక ఉండి ప్రోత్సహించినా వారిపై కఠిన చర్యలు తప్పవని అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారి వెనుక ఎంతటి వారున్నా సరే, పోలీసు శాఖ అస్సలు ఉపేక్షించదని చట్టాన్ని అతిక్రమిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని సీఐ శ్రీరామ్ తెలిపారు.

పట్టణ ప్రజలు కూడా అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించి ఏదైనా సమాచారం ఉంటే ధైర్యంగా పోలీసులకు తెలపాలని ఆయన కోరారు.





# నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన 'పీ4 మార్గదర్శి'

**మంత్రి సవిత చేతుల మీదుగా**

**ప్రశంసా పత్రం అందుకున్నభూమిరెడ్డి ఉమాదేవి**

**పులివెందుల- సూర్య వాస్తవం**

కడపలో జరిగిన మార్గదర్శి బంగారు కుటుంబాలు 10-20 -- స్వర్ణాంధ్ర ఏ 2047 పులివెందుల నియోజకవర్గంలో ఓ నిరుపేద కుటుంబానికి అండగా నిలిచి, వారిని 'బంగారు కుటుంబం'గా మార్చే బాధ్యత తీసుకున్న భూమిరెడ్డి ఉమాదేవి ని మంత్రి సవిత అభినందించారు. పులివెందుల మండలం, కొత్తపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని మోతునూతల పల్లికి చెందిన రెడ్డిబోయిన గంగాధర్ ఆకస్మిక మరణం ఆ కుటుంబాన్ని తీవ్ర విషాదంలోకి, ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టింది. గంగాధర్ మరణంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆయన భార్య సౌజన్య మరియు పిల్లల దీనస్థితిని తెలుసుకున్న భూమిరెడ్డి ఉమాదేవి తక్షణమే స్పందించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీ4 మార్గదర్శి కార్యక్రమంలో భాగంగా, ఉమాదేవి ఆ కుటుంబానికి భరోసా కల్పించారు: అందులో భాగంగా కుటుంబానికి ఆర్థిక అవసరాల కోసం భరోసా, తండ్రిని కోల్పోయిన పిల్లల చదువుకు ఎటువంటి ఆటంకం కలగకుండా పూర్తి బాధ్యత తీసుకుంటానని తెలిపారు.ఈ సందర్భంగా ఉమాదేవి సేవా నిరతిని గుర్తిస్తూ మంత్రి సవిత ప్రశంసా పత్రాన్ని అందజేశారు. అనంతరం భూమిరెడ్డి ఉమాదేవి మాట్లాడుతూ.. "దేశంలోనే ఎక్కడా లేని విధంగా జీరో పావర్టీ లక్ష్యంతో ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన పీ4 విధానం పేదల జీవితాలను మారుస్తోంది. కూటమి ప్రభుత్వం లక్ష్యం కేవలం సంక్షేమం మాత్రమే కాదని, ప్రతి పేద కుటుంబాన్ని ఆర్థికంగా బలోపేతం చేసి 'బంగారు కుటుంబం'గా తీర్చిదిద్దడమేనని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# గండి ఆంజనేయ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్సీ




**చక్రాయ పేట - సూర్య వాస్తవం**

చక్రాయ పేట మండలం గండి క్షేత్రంలో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ గోపాల్ రెడ్డి ప్రత్యేక పూజలు శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన గండి శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం లభించింది. స్వామివారిని దర్శించుకున్న అనంతరం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అతి తొందరలో మూలవిరాట్ విగ్రహం దర్శన భాగ్యం కలిగించే విధంగా చర్యలు చేపడతామని, ఆలయంలో జరుగుతున్న అన్నదాన కార్యక్రమాలు, స్వామివారి దర్శనాలు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సిబ్బందిని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సేవ చేయడంలోనే నిజమైన సంతృప్తి మధు

**- పేద కుటుంబాలకు సాయం అందించిన స్ఫూర్తి సంస్థ**

**డోన్ -సూర్య వాస్తవం**



ఆపదలో ఉన్నవారికి, అనారోగ్యంతో ఉన్నవారికి, కష్టాల్లో ఉన్నవారికి సాయం అందించడంలో అసలైన మానవత్వమని, సేవ చేయడంలోనే నిజమైన సంతృప్తి ఉందని స్ఫూర్తి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు స్ఫూర్తి మధు అన్నారు. డోన్ పాతపేటకి చెందిన బాబయ్య అనే రిక్షా కార్మికుడికి స్ఫూర్తి సభ్యుడు ప్రవీణ్ సహకారంతో నెలకు సరిపడా నిత్యవసర సరుకులను అందించడం జరిగింది. అదేవిధంగా స్థానిక కొండపేటకు చెందిన అశోక్ గత కొంతకాలంగా అనారోగ్యంతో మంచానికే పరిమితమై కుటుంబ పోషణ ఇబ్బందిగా ఉండటంతో దాత సందు నాగరాజు (అజంతా హోటల్) సహకారంతో ఒక బియ్యం పాకెట్, నెలకు సరిపడా నిత్యావసర సరుకులను అందించడం జరిగింది. సాయం పొందిన బాబయ్య, అశోక్ లు దాతలకు, స్ఫూర్తి టీమ్ కి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాత సందు నాగరాజు (అజంతా హోటల్), మాజీ కౌన్సిలర్ కిరణ్ యాదవ్, స్ఫూర్తి మధు, వసంత్, సయ్యద్ వలి తదితరులు పాల్గొన్నారు

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS
ADDRESS : # DOOR NO-4-29-A-19-12-, DONTHI STREET, MADANAPALLI, ANNAMAYYA, CHITTOOR, ANDHRA PRADESH - 517325. CELL : 9948461699 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )

